ప్రజాశక్తి

Vol. 2, no. 9

(Mar. 10, 1943)

బెజవాడ, 1943

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 9

(Mar. 10, 1943)

Bejavāḍa, 1943

Record no. 683

వెల : 0-1-6

PRAJASAKTI

Regd. No. M. 4486

:: సంపాదకవర్గం ::
మద్దుకూరి చంద్రశేఖరరావు
(సంపాదకుడు)
కంభంపాటి సత్యనారాయణ
పుచ్చలపల్లి సుందరయ్య
తమ్మం వెంకటరామయ్య
చలసాని వాసుదేవరావు

ప్రజాశక్తి

అంతర్జాతీయ ప్రాంతీయ
భారత కమ్యూనిస్టుపార్టీ
ఆంధ్రకమిటీ పత్రిక

సంపుటి 2 | బుధవారం 10-3-43 బెజవాడ | సంచిక 9

★ కల్లిబొల్లి మాటలు నమ్మేరోజులు పోయాయి

గాంధీజీ మూడువారాల ఉపవాస వ్రతాన్ని జయప్రదంగా ముగించాడు. భారతదేశమంతా ఆందుకు సంతోషించుతూంది. గత అనేక స్వాతంత్ర్య పోరాటాలలో ప్రజలకు నాయకత్వం వహించి నడిపిన మహాత్మునికి యీ ఉపవాసాన్ని జయప్రదంగా ముగించి, ప్రజలకు యింకా సేవ చేయడానికి జీవించినందులకు మా ధన్యవాదాలు.

ఈ ఉపవాసం ఎందుకు చేయబడింది? భారత ప్రజలు, కాంగ్రెసు మహాసభ విధ్వంసక చర్యలకు, అరాజకానికి వ్యతిరేకమని ప్రపంచ ప్రజలకు చాటడానికి ఉపవాసం చేయబడింది. విధ్వంసక చర్యలను ప్రోత్సహించుతున్న పంచమాంగ దళంతో కాంగ్రెసుకు ఎట్టి సంబంధంలేదనీ, ప్రస్తుతం జాతీయ ప్రతిష్టంభనకు నాయకులను అకారణంగా బంధించిన నిరంకుశాధికారులే కారకులనీ, కాంగ్రెసు పరిష్కారానికి, ఇతర పార్టీలతో కలసి దేశాన్ని రక్షించేందుకు జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి సిద్ధంగా వుందనీ రుజువుచేసింది. మహాత్ముని ఉపవాసం జాతీయైక్యతను నిర్మించడానికి, అధికారం ప్రజాయత్త మొనర్చడానికి, జాతీయ రక్షణకు, విధ్వంసక

మన రాజకీయాలు

చర్యలను ఆపుచేయమని పిలుపు. వీనికొరకే మహాత్ముడు ఉపవాసం ద్వారా హెచ్చరించాడు; తన జీవితాన్ని ప్రమాదానికి గురిజేసాడు.

గాంధీజీ యింకా జైలుగోడలమధ్యనేవున్నా బ్రిటీషు సామ్రాజ్యవాదులను చావుదెబ్బకొట్టాడు. ప్రభుత్వం వారి తాబేదారులు ఎంత దుష్ప్రచారం చేసినా భారతప్రజలు, ప్రపంచ ప్రజలు నిజాన్ని తెలిసికొన్నారు. సామ్రాజ్యవాదులచే ప్రకటించబడిన 86 పేజీల కరపత్రంలోని అసత్య ప్రచారం బట్టబయలయింది. గాంధీజీకి, కాంగ్రెసుకు ఫాసిస్టు అనుకూల భావాలున్నాయని అమెరీ అండ్ కంపెనీ చేసిన ప్రచారం విప్పలించేపే గాంధీజీ లేఖలను ప్రకటించినట్లు చేసింది ఉపవాసం. కాంగ్రెసు,గాంధీజీమిత్రరాజ్యాలవిజయాన్నే కోరుతున్నారనీ, భారత దేశరక్షణకొరకే జాతీయ ప్రభుత్వాన్ని కోరారనీ ప్రపంచ ప్రజలు తెలిసికొన్నారు.

బ్రిటను

ఇదివరకు భారతదేశంలో బ్రాడ్‌కాస్టింగ్ కంట్రోలర్‌గా పనిచేసిన లియనల్ ఫీల్డెన్, "వైస్రాయి పాలసీ కేవలం యుద్ధ కాలానికి సంబంధించిన తాత్కాలిక పాలసీయనీ, గాంధీజీ పాలసీ ఎల్లకాలానికి వర్తించే భారతస్వాతంత్ర్య సమస్యకు సంబంధించిందనీ" అబ్జర్వర్ పత్రికలో వ్రాసాడు. మాంచెస్టరుగార్డియన్ పత్రిక ఫిబ్రవరి 25 సంపాదకీయంలో యిలా

ప్రపంచం భారత సమస్యా పరిష్కారాన్ని కోరుతోంది

వ్రాసింది. "ఏ ఇతర నాయకుని కొరకు దేశంలోని అన్ని వర్గాల ప్రతినిధులు ఏకమవుతారు? భారతదేశమంతా అట్టుడికినట్లుడికి పోతుంది? గాంధీజీతో మరే నాయకునీ పోల్చలేము. తన దేశస్థులకు, ప్రపంచానికీ అతడే భారతదేశం."

లిబరల్‌పత్రిక స్టార్, ఇంకా జపాన్ శత్రువు సరిహద్దునే వున్నాడు. భారతసమస్యా పరిష్కారానికి కొత్తప్రయత్నం చేయాలని వ్రాసింది. లండన్ ఇండియా లీగ్‌సభలో మాటాడుతూ స్టాబోల్గి ప్రభువు కాంగ్రెసుతో రాయబారాలు సాగించాలనీ, అందుకు ప్రథమ సోపానంగా గాంధీజీని విడుదల చేయాలనీ ఉపన్యసించాడు;

ప్రొఫెసర్ డాక్టరు విండ్సే, టైమ్సు పత్రికలో వ్రాస్తూ "ప్రతిష్ఠకోసం పెనగులాడటం తెలివితక్కువన్నాడు. లండను కాన్వేహాలులో జరిగిన సభకు సందేశాలు పంపుతూ కాంటర్‌బరీడీన్, హంటింగ్‌డన్, ప్రభువు గాంధీజీని వెంటనే విడుదలచేయాలని కోరాడు. మిస్టరు ఎల్విన్ ఉపన్యసించుతూ, పరిష్కారానికివెంటనే రాయబారాలుప్రారంభించాలనీ, యిది భారతదేశానికే గాక బ్రిటనుకు మిత్రరాజ్యాలకు శ్రేయస్సు నిమిత్తమే చేయాలని హెచ్చరించాడు.

బ్రిటనులో గడ్డు సామ్రాజ్యవాద పత్రికలైన టెలిగ్రాఫ్, మెయిల్ పత్రికలు ప్రభుత్వం జయించిందని జబ్బలు చరిచాయి. ఉపవాసం గాంధీజీకి (నెపోలియన్‌కు వాటర్‌లూ యుద్ధం వలే) పతనానికి ప్రారంభమని చంకలు కొట్టాయి. కాని ఉపవాసం ప్రపంచప్రజలందరికి బ్రిటీషు సామ్రాజ్యవాదులను నేరస్తులుగా చూపింది. నేడు సామ్రాజ్యవాదులు భారత ప్రజలకు, ప్రపంచప్రజలకు ఎన్నడూ లేనంతగా దూరమయ్యారు. భారతప్రజలు ఐక్యతకు దగ్గరకు వచ్చారు. అందుచే ఉపవాసంతో బ్రిటీషు సామ్రాజ్యవాదుల పాలనకు అవసానదశ మొదలనడమే ఎక్కువ సబబుగా వుంటుంది.

బ్రిటీషు కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి కామ్రేడ్ హారీపాలిట్ భారతకమ్యూనిస్టుపార్టీ కార్యదర్శికి యీ విధంగా తంతినిచ్చాడు. "గాంధీజీని విడుదలచేయించడానికి జాతీయైక్యతను నిర్మించి, దేశరక్షణను స్వాతంత్ర్యాన్ని సాధించడానికి మీరు నడుపుతున్న వుద్యమాన్ని మేము హృదయపూర్వకంగా బలపరుస్తున్నాము. గాంధీజీని విడుదలజేసి, భారతనాయకులతో రాయబారాలు సాగించాలని బ్రిటీషు ప్రభుత్వంపై ఒత్తిడి తేడానికీ మేము ఉద్యమాన్ని నడుపుతున్నాము."

ఈవిధంగా మిత్రరాజ్యాల ప్రజలు పూనుకుంటే నిజంగా యిదే బ్రిటీషుసామ్రాజ్యానికి అవసానదశ (వాటర్‌లూ) కాగలదు. కలోనియల్‌మంత్రి స్టాన్లి కోరుతున్నట్లు వలసరాజ్యాలపై బ్రిటీషుసామ్రాజ్యవాదులపెత్తనం సాగదు.

అమెరికా

పసిఫిక్ యుద్ధనిర్వహణ విషయమై ఆలోచించడానికి కూడిన సమావేశంలో భారత ప్రతిష్టంభనను గురించి దీర్ఘంగా ఆలోచించారనీ, పరిష్కారానికి మిత్రరాజ్యాల ప్రతినిధులు సూచనలు చేసారనే వార్త హిందూపత్రికలో ప్రకటించబడింది. న్యూయార్కు టైమ్సు పత్రిక బ్రిటను మరల రాయబారాలు ప్రారంభించాలని భారతసమస్య పరిష్కారం కానిచో భారతదేశరక్షణ బలహీనంగా వుంటుందని హెచ్చరించింది.

అమెరికన్ ప్రజలు కురిపించుతున్న ప్రశ్నలకు సమాధానంగా బ్రిటిషు రాయబారి హాలీఫాక్సు కల్లిబొల్లి సమాధానం చెప్పాడు. భారతదేశానికి బ్రిటన్ ధర్మకర్తృత్వం మాత్రమే వహించుతూంధట. బానిసదేశంగా ఎంచడంలేదట. శాసనం ధిక్కరించినవారు తప్ప తక్కిన భారత నాయకులంతా స్వేచ్ఛగానే వున్నారట. వేలకొలది నాయకులను, ప్రజలను ఎట్టివిచారణ లేకుండా జైళ్ళలో బంధించి యీవక్క ధర్మపన్నాలు చదువుతోంది. కాని ఈవృద్ధ సామ్రాజ్యవాది మాటలను ప్రజలు విశ్వసించే రోజులు పోయాయి. భారతప్రజలంతా ఫాసిజాన్నెదిరించడానికి జాతీయప్రభుత్వం కావాలంటూంటే యివ్వ నిరాకరించుతూ చెప్పే మంత్రాలు ఎవ్వరినీ మోసపుచ్చలేవు.

ముస్లింలీగ్

గాంధీజీని విడువ నిరాకరించుతూ ప్రభుత్వాధికారులు ముస్లింలీగ్ నాయకులు తమకు అండగా నిలుస్తారని ఆశించారు. కాని వివిధ ముస్లిం నాయకులు, పత్రికలుచేస్తున్నప్రకటనలు ప్రభుత్వ ఆశలను నిరాశలు గావించాయి. బెంగాల్‌ముస్లిం లీగ్ అసెంబ్లీపార్టీ గాంధీజీ విడుదలను బలపరచింది. ఒరిస్సాలో ముస్లింలీగ్ గాంధీజి విడుదలకోరుతూ కమ్యూనిస్టుపార్టీతోనూ, కిసాన్‌సభతోనూ కలసి పనిజేసింది. కాన్పూరులో హజరత్ మోహనీ అధ్యక్షతక్రింద ముస్లిం ప్రజా సంస్థలన్నీ సమావేశమై గాంధీజీ విడుదలను కోరుతూ తీర్మానించాయి. చాలమంది లీగ్‌నాయకులు జిన్నాను గాంధీజీ విడుదలకొరకు పనిచేయమని ఒత్తిడితెస్తూ జాబులు వ్రాశారనివార్త.

లీగ్‌పత్రిక డాన్ సైతం గాంధీజీజయప్రదంగా ప్రమాదాన్ని గడచినందుకు సంతోషాన్ని వెల్లడించింది. ఇదంతా జాతీయైక్యత నిర్మించడం ఎంత సులభమో స్పష్టంగా తెలుస్తోంది. [illegible] సంస్థల ఈ ప్రకటనలు ఒక రకంగా [illegible] హెచ్చరిక కూడ.

హిందూ మహాసభలో చీలికలు

ప్రభుత్వం ప్రజలకు దూరమయిన [illegible] హిందూమహాసభలో వచ్చిన చీలికలూ [illegible] పరుస్తుంది. సావర్కారు గాంధీజీ విడుదల కోరకుండా, ఉపవాసం వదలమని చెప్ప [illegible] యిని చొకధారు ఇమిటేషన్ చేసాడు. [illegible] హిందూసభ అండగా నిలుస్తుందనుకొంది.

సావర్కారు, మూంజీలు వైస్రాయి కార్య నర్గంతోవున్న శ్రీవాస్తవను రాజీనామా ఇవ్వ వద్దని సలహా యిచ్చారట. కాని యీ [illegible] బయటపడటం ఎంతో కాలం సాగలేదు. గత సంవత్సరం జనరల్ సెక్రటరీ అయిన [illegible] హేశ్వర దయాల్‌శేఠ్ కుంభ [illegible] సావర్కారు చర్య ఖండించాడు. శ్యామప్రసాద కోరినటుల వర్కింగ్ కమిటీ సమావేశానికి పిలువ నిరాకరించినందుకు విరమించాడు. దీనిబట్టి హిందూ మహాసభలో అభివృద్ధి కోరే భాగం ముఖర్జీ, దయాల్ శేఠ్ నాయకత్వంక్రింద సావర్కారు సంకుచిత పద్ధతిని సహించలేకపోతోంది.

గాంధీజీ ఉపవాసం ఆయన విడుదలను సంపాదించక పోయినా, ప్రభుత్వాన్ని ప్రజలందరికి దూరం చేసింది. ప్రభుత్వప్రకటనలు కల్లలని ప్రపంచానికి రుజువు చేసింది. కాంగ్రెసును ప్రభుత్వం నాశనం చేసిందనీ, గాంధీజీకి ఏమీ పలుకుబడిలేదనీ ప్రభుత్వంచేసే ప్రచారం పగటి కలువరింతలని స్పష్టమయింది.

కాని ఈ సందర్భంలో భారతదేశం పెద్ద ప్రమాదం దరిదాపుకు వెళ్ళిందనే సంగతి మరచిపోరాదు. ఇట్టి ప్రమాదం మరల రాకుండా మనం గాంధీజీని విడుదల చేయించుకోవాలి.

ముస్లింలీగు దేశభక్తులు కాంగ్రెసు నాయకుల విడుదల కొరకు కృషిచేయాలని జిన్నాపై ఒత్తిడి తేవాలి. కాంగ్రెసు దేశభక్తులు ముస్లిం జాతుల స్వయం నిర్ణయ హక్కును గుర్తించి బ్రహ్మాండమైన హిందూ - ముస్లిం ప్రజా ఐక్యతపై ఆధారపడిన జాతీయైక్యతను నిర్మించాలి. భారత ప్రజానీకమంతా ఒక్కుమ్మడిగా ఏక కంఠంతో గాంధీజీ విడుదలను కోరితే, ఆ కోర్కెను నిర్మాణయుక్తమైన బలంతో బలపరిస్తే అడ్డు తగలగల గుండె ఎక్కడవుంది?

కామ్రేడ్
మద్దుకూరి చంద్రశేఖరరావు

ప్రజాశక్తి

10—3—1943 బుధవారం

కుక్క తోకపట్టుకొని గోదావరియీత

కాంగ్రెసు మంత్రివర్గాలు 1939 అక్టోబరులో విరమించాయి. నాటినుండి నేటివరకు నిరంకుశాధికారులు ప్రజా హక్కులను క్రమంగా హరించుతున్నారు. 1935 యిండియా ఆక్టు క్రింద యివ్వబడిన సంస్కరణలు సైతం తొలగింపబడుటేగాక, మాంటేగ్-చెమ్స్‌ఫర్డు సంస్కరణలక్రింద యివ్వబడిన స్థానిక సంస్థల వ్యవహారాలుకూడ క్రమంగా రద్దు చేయబడింది. క్రమంగా మ్యునిసిపాలిటీలు, జిల్లాబోర్డులు, జాతీయ ప్రభుత్వం కావాలని తీర్మానించాయనో, లేక కాంగ్రెసునాయకుల అరెస్టులకు అసమ్మతి తెలిపాయనో, ఏదో ఒక సాకుతో రద్దుచేయబడ్డాయి. నిరంకుశాధికారుల పరిపాలన స్థాపించబడింది. ఈ విధానం 1942 ఆగష్టు 9 జాతీయ సంక్షోభం తరువాత మరింత వడివడిగా సాగింది.

ప్రభుత్వం ప్రజలకు పూర్తిగా దూరమైంది. ఇండియా రక్షణ ఆర్డినెన్సుల క్రింద పౌరసత్వహక్కులు మృగ్య మయ్యాయి. ప్రజాభిమానం చూరగొన్న నాయకులకు ప్రభుత్వ నిర్వహణంలో ఎట్టి సంబంధం లేకుండాపోయింది. ప్రజాస్వామిక హక్కులన్నిటిని త్రొక్కిపెట్టి, జాతీయోద్యమాన్ని అణచివేశామని నిరంకుశాధికారులు చంక లెగురవేశారు.

కాని, ఈ ప్రభుత్వంకూడా ప్రజలతో సంబంధమే లేకుండా మన లేదు. అందుచే తమ తాబేదారులను, యిదివరకు ప్రజలచే ఎన్నికలలో ఓడింపబడి రాజకీయరంగంనుంచి తరిమివేయబడిన వారిని, మరల జిల్లాబోర్డులు, మ్యునిసిపాలిటీలలో అందల మెక్కించవలసి వస్తుంది. మద్రాసు గవర్నరుచే ఆమోదించబడిన [illegible] పత్రికా ప్రకటనలో యిలా చెప్పబడింది:"కాల నిర్ణయంలేకుండా స్థానిక సంస్థలను స్పెషలాఫీసర్లుపాలించుట భావ్యం కాదు. కనుక రద్దుచేయబడిన స్థానికసంస్థలకు క్రొత్త సభ్యులను నామినేటుచేసి, క్రొత్త సంఘాలను నియమించుటకు ఏర్పాట్లు చేయబడినాయి. దీని అర్థం ఏమిటి? ప్రభుత్వం, యినామి లిచ్చిన పద్ధతిద్వారా, తమ భక్తులకు ఉద్యోగాలు కల్పించనుంది. వారిద్వారా, చిన్నచిన్న పనులకోసం బోర్డులవద్దకు వెళ్ళవలసివచ్చే ప్రజలను సామ్రాజ్యవాద ప్రభుత్వ అనుకూలురుగా చేయడానికి ప్రయత్నిస్తోంది.

ఒకవైపు నిర్బంధవిధానం ద్వారా సామ్రాజ్యవాదులు కాంగ్రెసు సంస్థను — జాతీయోద్యమాన్ని అణచాలని ప్రయత్నిస్తూ, మరొక వైపు క్రొత్త నామినేటెడ్ స్థానిక సంస్థలద్వారా ప్రజాసామాన్యంలో కాంగ్రెసువ్యతిరేక కూటమిని నిర్మింప జూస్తున్నారు.

ఇప్పటికప్పుడే కర్నూలు, అనంతపురం, చిత్తూరు, పశ్చిమ గోదావరి, వగైరా జిల్లాబోర్డులకు; పాలకొల్లు, పెద్దాపురం, వగైరా మ్యునిసిపాలిటీలకు నామినేటెడ్ కౌన్సిళ్లు ఏర్పరచబడ్డాయి. వీటి అన్నిటికి, ప్రజలచే దేశద్రోహులుగా ఎంచబడేవారు నియమించ బడ్డారు. వీరిద్వారా ప్రభుత్వం ప్రజాభిమానాన్ని ఏమాత్రం ఆకర్షించలేదు. దేశంపై జపాన్ దండయాత్ర ప్రమాదమున్న సమయంలో, జాతీయాభిమానం లేనివారిని పదవులలో పెట్టడం ప్రజలలో క్రోధభావాన్ని కూడ కల్గించుతుంది. మాతృదేశాభిమానమే ఎరుగని స్వార్థపరులైన నామినేటెడ్ తాబేదారులు. ప్రజలను దేశరక్షణకు ఎన్నడూ సమీకరించలేరు. పైగా ప్రమాదం సంభవిస్తే, యీ జాతీయవిద్రోహులు, కొత్తగా వచ్చే యజమానికిసలాం కొట్టి లొంగిపోయినా విచిత్రముండదు. అందుచే వీరినిఅందల మెక్కించడం, కుక్కతోకపట్టుకొని గోదావరియీదడం వంటిదే.

ప్రజలను యుద్ధోన్ముఖులను చేయడానికి, దేశరక్షణకు సమీకరించడానికి, ఒకే ఒక మార్గముంది. ప్రజావిశ్వాసాన్ని చూరగొన్న జాతీయనాయకులను జైళ్ళనుండి విడుదలచేయాలి. కాంగ్రెసు, లీగ్, వగైరా ప్రజాపార్టీల నాయకులతో జాతీయప్రభుత్వాన్ని ఏర్పరచాలి. అంతేగాని, నామినేటెడ్ లోకల్‌బోర్డుల ద్వారా ప్రజలు మోసపోయే రోజులు గతించిపోయాయి. ఈ సంగతి ప్రభుత్వం ఎంతత్వరగా గ్రహించితే అంత మంచిది.

ఈ ప్రభుత్వపాలసీని ప్రజలు ఓడించాలంటే, జైళ్ళలోవున్న తమ జాతీయనాయకుల్ని సత్వరంగా విడుదల చేయించుకోవాలి. అందుకవసరమైన సంఘీభావం అన్నిపార్టీలలోను వృద్ధిచెందాలి.

ఇవే మా జోహారులు

"కయ్యూరు కామ్రేడ్సు" అనే మాట ప్రజాశక్తి పాఠకులకు బాగా పరిచయమైనదే. నిరంకుశాధికారం, నిరాక్షిణ్య చట్టాలు, బలి తీసుకోదలచిన వీరి అమూల్య ప్రాణాలను కాపాడడానికి భారత ప్రజానీకమంతా ఆందోళన జరిపింది. ఫలితం దక్కలేదు. మన దేశ దౌర్భాగ్య స్థితికి ఇది మరొక నిదర్శనం.

జైలు గోడలమధ్య నున్నప్పటికీ, తమకు ప్రాప్తం కానున్న ఘోరమరణం ఎల్లప్పుడూ తమ మనసు ఎదుట నిలచి ఉన్నప్పటికీ, ఈ కయ్యూరు యోధులు సర్వకాల సర్వావస్థలయందు దేశము, దేశ క్షేమాన్నిగురించే ఆలోచిస్తూవచ్చారు. "దేశ రక్షణకు నడుం బిగించండి" అని బయట వున్న తమ కామ్రేడ్సుని సర్వదా హెచ్చరించడమే ముఖ్య కార్యక్రమంగా సాగిస్తూవచ్చారు. ఈ యోధులు ప్రాణాలతో బయటికివస్తే మిత్రదేశాల పక్షం అవలంబించి, రణరంగంలో ఫాసిస్టు శక్తులను ఎదిరించి యుద్ధం చేస్తామని ఎలుగెత్తి చాటారు.

వీరిసహకారం ప్రభుత్వానికి అనవసరమయింది. వారి ప్రాణాలను బలి తీసుకోవడమే అత్యవసరమయింది. వీరి ప్రాణాలను రక్షించండి అని పెట్టిన అప్పీలును ప్రీవీ కౌన్సిలు నిరాకరించింది. కొందరు పార్లమెంటు సభ్యులు ఈ విషయమై ఏమెరీగారిని కలుసుకుంటున్నారని వార్త. భారతదేశ స్వాతంత్ర్య యోధులపట్ల ఇతను కనబరుస్తున్న ఆదరాభిమానాలను బట్టి చూస్తే, ఇతను మన కయ్యూరు కామ్రేడ్సుపట్ల దాక్షిణ్యం చూపుతాడా అనే అనుమానం కలుగకతీరదు. కయ్యూరు కామ్రేడ్సు బతికి బయటపడగలరనే ఆశ, ఏమెరీ వైఖరిపైని కొన ఊపిరితో ఆధారపడి వుంది. ఆయనలోకూడా సానుభూతి లోపిస్తే ఇక కయ్యూరు కామ్రేడ్సు మనల్ని విడిచి పోతారు: దేశ స్వాతంత్ర్య పోరాట చరిత్రలో లీనమై పోతారు: వారి ఆదర్శ జీవితం, అమోఘమైన వారి త్యాగం తరతరాలకు ఒక మార్గదర్శికగా మిగిలివుంటాయి.

కయ్యూరు కామ్రేడ్స్:

జీవితంలో ఆఖరు ఘడియల నెదుర్కొంటున్న మీకు ఇవే మా జోహారులు. మాతృదేశ దాస్య విముక్తికై ప్రాణాలనే బలిదానం చేయగల మహత్తర అవకాశం మీకు లభింపనుంది - ధన్యులు. భారత జాతేకాదు, విశ్వ మానవజాతి అభివృద్ధి పొంది, శాంతి, అభ్యుదయ, సౌఖ్యాల ననుభవించడానికి మీ ప్రాణాలనే మరొక సోపానంగా ప్రసాదించడానికి సిద్ధంగావున్నారు. మమ్మల్ని విడిచి పోయినప్పటికీ మా హృదయాల్లో అమరత్వం సంపాదించుకోగలరు.

కామ్రేడ్స్: మన మాతృదేశం తన ఆత్మ రక్షణకు మీలాంటి యోధుల్ని లక్షలాదిగ కోరుతూ వుంది. మిమ్మల్ని దక్కించుకోలేకపోతున్నాం, అభాగ్యులం.

కాని, కామ్రేడ్స్: ఏ ఆదర్శంకోసం మీరు మీ అమూల్య ప్రాణాలను సమర్పిస్తున్నారో, ఆ ఆశయ సిద్ధికి శక్తివంచన లేక పాటుబడెదమని ఇదే ప్రతిజ్ఞ తీసుకుంటున్నాం.

దేశాన్ని ఫాసిస్టు ప్రమాదంనుంచి కాపాడడమే ప్రధాన కర్తవ్యంగా పాటించారు. ప్రాణాలనయినా ఒడ్డి మాతృదేశ రక్షణను నిర్వహిస్తామని. కామ్రేడ్స్, ఇదే మా ప్రతిజ్ఞ.

ప్రాణాలనే చులకనచేసి, దేశ స్వాతంత్ర్యానికి పాటుపడ్డారు. మీ అడుగుజాడలనే నడచి, ముందుకు పోతామని కామ్రేడ్స్: ఇదే మా ప్రతిజ్ఞ.

విప్లవాభి వందనాలతో.

కామ్రేడ్స్: ఇవే మా జోహారులు.

60 వేలమంది ఏకకంఠంతో గాంధీజీ విడుదల కోరారు

కామ్రేడ్స్ డాంగే, బాట్లీవాలాలకు అమోఘ సన్మానము

ఫిబ్రవరి 28 వ తేదీ 60,000 మంది కార్మికులు సమావేశమయ్యారు, బొంబాయిలోని కాంగర్ మైదానంమీద. దేశనాయకుడు, మహాత్మగాంధిగారి ఆరోగ్యంపట్ల గల ఆందోళన; ఎన్నో సంవత్సరాలు తమకు దూరమయి జైళ్ళలో మ్రగ్గుతూ, అప్పుడే విడుదలయి తిరిగి తమ మధ్యకు వచ్చిన తమ వర్గనాయకులు కామ్రేడ్సు డాంగే, బాట్లీవాలాలను చూచి, వారి మాటలను వినాలనే అపేక్ష; అంతమంది కార్మికులను సమావేశపరిచాయి. కామ్రేడ్ జోషి సభకు అధ్యక్షత వహించారు.

"కమ్యూనిస్టుపార్టీ విధానానికి కార్మికవర్గ ఐకమత్యం అండగా వుండబట్టే ఈనాడు మన డాంగే, బాట్లీవాలాలను విడిపించుకో గలిగాము. ఈ ఐకమత్యాన్ని దేశవ్యాపితం చేసి, యావత్ భారత ప్రజ ఐకమత్యాన్ని సాధించండి." అని జోషి సందేశమిచ్చారు.

కామ్రేడ్ రణదేవ్ తన వుపన్యాసంలో ఆమెరీ మొదలైన అసత్యప్రచారాలను బట్టబయలు చేశారు. "దేశపరిస్థితులను అల్లకల్లోలం చేసిన బాధ్యతఅంతా నిరంకుశ ప్రభుత్వ వర్గానిదే అని ఆగస్టు 9 వ తేదీనే ప్రకటించింది కమ్యూనిస్టుపార్టీ. గాంధీజీ జాబులు దీనిని రూఢిపరచాయి" అని రణదేవ్ చెప్పారు.

భారత కమ్యూనిస్టు పార్టీ మూలపురుషులలో ఒకరయిన కామ్రేడ్ డాంగే మాట్లాడుతూ తనను గురించి, పార్టీని గురించి ఇతరులు జరిపిన విష ప్రచారాన్ని చీల్చిచెండాడారు. "డాంగే ఏదయిన వాగ్దానం ఇచ్చాడా' అని కొందరు అసత్యప్రచారకులు అడగవచ్చును. దానికి నా జవాబు, 'అవును, వాగ్దానం ఇచ్చాను. ప్రజా ప్రభుత్వానికి స్థానంఇచ్చి, నిరంకుశాధికారవర్గం మూటా ముల్లేకట్టుకొని ప్రయాణం సాగించేవరకు ప్రజలలో ఐకమత్యాన్ని పెంపొందించడానికి విధి విరామం లేకుండా కృషిచేస్తానని నా పార్టీకి వాగ్దానం ఇచ్చాను.

మీరందరు యూనియన్‌లోచేరి దానిని బలపరచాలి. మీలో ఉత్తములు పార్టీ సభ్యులుగా కావాలి. రెడ్‌ఆర్మీ ఏ విధంగా ప్రపంచ క్షేమం కోసం పాటుపడుతూందో, ఆ విధంగానే మనం కూడా మన దేశంకోసం, ప్రపంచంకోసం పాటుపడదాం." అని ఉద్బోధించి డాంగే, "ఏం, ఇందుకు కృషి చేస్తారా" అని ప్రశ్నించారు. 60,000 గొంతుకలు మిన్ను బ్రద్దలయ్యేలాగ, "కార్మికవర్గ చరిత్రాత్మక బాధ్యతను నిర్వహిస్తామని ఇదే మా ప్రతిజ్ఞ" అని గర్జించాయి.

జైలులోవున్న కాంగ్రెసువాదులు అనేకులు మన విధానాన్ని ఎలా ఆమోదిస్తున్నారో కామ్రేడ్ బాట్లీవాలా వివరించారు.

కమ్యూనిస్టు అంతర్జాతీయ గీతంతో సభ ముగిసింది.

ఆఫీసు మార్పు

★

ఈ నెల 11 వ తారీఖునుంచి ప్రజాశక్తి; ఆంధ్ర కమ్యూనిస్టు కమిటీ; కార్యాలయాలు గవర్నరుపేటలోని దొర్నల శేషాద్రిశాస్త్రిగారి వీధికి మార్చబడుతున్నాయి.

— మేనేజరు

ఆంధ్రమహిళలు మేల్కోవాలి

"ప్రజాశక్తి"లో ప్రకటింపబడిన కామ్రేడ్ సుందరయ్య వ్యాసం జపానుదాడి ప్రమాదానికి ఆంధ్ర స్త్రీలను మేల్కొలిపింది. చాలమంది స్త్రీలు జాతీయ ఐక్యతా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫాసిస్టుదాడి ప్రమాదానికి [illegible] మేల్కొలిపిన, ఆ దాడినుండి రక్షింప సమకట్టిన, కమ్యూనిస్టుపార్టీ 2 లక్షల పైచిలుకు [illegible] ధనిక యువతుల అండ్ విశ్వాసాన్ని ప్రదర్శించారు. కాని, ఇప్పుడు జపానుదాడి, ప్రమాదం ముసుపటివలె ప్రత్యక్షంగా కనబడకపోవడం వల్ల, ప్రజాసామాన్యంలో జపాను ప్రమాదం పోయిందనే నిర్లక్ష్యభావం వ్యాపించింది.

అప్పుడు - ఇప్పుడు

ఆ రోజుల్లో సోవియటు యూనియను హిట్లరు సైన్యాల దెబ్బకు కాచుకుంటూ ఉండేవి. స్టాలిన్ గ్రాడ్‌లోనూ, కాకేసస్‌లోనూ, తీవ్రంగా యుద్ధం జరుగుతూ ఉండేది. జర్మను సైన్యాలు కాకేసస్సునుండి పర్షియా-బెలూచిస్థాన్‌ల మీదుగా భారతదేశం మీదకు వచ్చే అవకాశం ఉండేది. ఇటు జపాను సాలమను దీవులను న్యూగినీని ఆక్రమించి, వెనుకతట్టున భద్రం చేసుకోడానికి, యుద్ధం చేస్తూవుండేది. భారతదేశంమీదికి దూకడానికి బర్మాలో సైనిక కేంద్రీకరణ చేస్తూఉంది. భారతదేశంలో దేశభక్తులు పంచమాంగ దళం వలలోపడి, ప్రభుత్వనిర్బంధ విధానానికి జవాబుగా తీగలను తెంపుట, రైలుపట్టాలు ఊడబెరుకుట, బాంబులు విసరుట, మొదలయిన విధ్వంసకార్యాలను సాగించుతూ, ఆనాలోచితంగానే జపానుదాడి ప్రమాదాన్ని అధికంచేస్తూ వచ్చారు. ఆ రోజులలో ఫాసిస్టు దాడికి ఎంతో అనుకూలపరిస్థితి ఉండేది.

ఇప్పుడో? సోవియటుసైన్యం నాజీ సైన్యాలను తరిమి తరిమి కొడుతూవుంది. ఆఫ్రికాలో రోమెల్ సైన్యంగూడ పలాయనం చిత్తగించాలిసి వచ్చింది. ఇటు జపాను, న్యూగినీ సాలమనుదీవుల యుద్ధంలో చాల నౌకలను పోగొట్టుకొంది. కొంత భూభాగాన్ని గూడ కోల్పోయింది. మొత్తంమీద ఫాసిస్టు రాజ్యాలు దెబ్బకొట్టే స్థితినుండి, దెబ్బకు కాచుకునే స్థితికి వచ్చినవి. కాని భారతదేశపరిస్థితిమాత్రం జపాను దాడికి మునుపటికన్న ఎంతో అనుకూలంగాఉంది. ముసుపు దేశభక్తులు, కొంతమంది ప్రజాసామాన్యం, విధ్వంసక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇప్పుడో? ఆహార పదార్థాల కరువువల్ల 40 కోట్ల భారత ప్రజాసామాన్యమంతా వీధుల్లోకి వచ్చింది. పెద్ద వర్తకులకు-చిల్లర వర్తకులకు-ప్రజలకుమధ్య, రైతులు - కూలీలమధ్య, ఎక్కడచూచినా ఆహార పదార్థాలను గూర్చిన తగవులే: ఎన్నో దోపిడీలు, లాఠీచార్జీలు జరుగుతున్నాయి.

పెద్ద వర్తకులు, ప్రభుత్వం కంట్రోలు ఏర్పరచిన సరుకు లన్నిటినీ బజారునుండి మాయంచేసి, విపరీతధరలకు చాటుగా అమ్ముకుంటున్నారు. ఆహారపదార్థాలను వారు నిలవజేసి దాచి ఉంచు తున్నారు. ప్రజలు ఆకలితో మలమల మాడుతున్నారు. నిరంకుశపు అధికారాలను చలాయించడం, అమాయక ప్రజలపై లాఠీచార్జీలు చేయడం, మాత్రమే ప్రభుత్వానికి చేతనౌతూంది. ఈ ఆహార సమస్యను ప్రభుత్వం పరిష్కరించలేదు. దీన్ని పరిష్కరించడానికి కమ్యూనిస్టు పార్టీ కొంత కృషిచేసింది. కొన్ని చోట్ల ఇతరపార్టీల సహాయంతో ఆహారకమిటీలు, వాలంటీరుదళాలు ఏర్పరచింది. ఇదిచాలదు. దేశంలోని అన్ని పార్టీలను (కాంగ్రెసు, ముస్లిమ్‌లీగు, హిందూమహాసభ) అన్ని తరగతుల ప్రజలను, ఈ ఆహారసమస్యా పరిష్కారానికి ఐక్యపరచడానికి కమ్యూనిస్టుపార్టీ కృషిచేస్తున్నది. అన్నిచోట్ల గ్రామ, స్థానిక, పట్టణ, ఆహార కమిటీలు, వాలంటీరు దళాలు ఏర్పరచడానికి ప్రయత్నంచేస్తూంది. ఈవిధంగా అన్ని పార్టీలను ఐక్యపరచి, ప్రభుత్వాన్ని లొంగదీస్తేనేగాని ఆహారసమస్య పరిష్కరింపబడజాలదు. లేకపోతే, లూటీలు లాఠీచార్జీలు, అరాజకం వీటితో దేశం మునిగిపోతుంది. అన్ని పార్టీలను ఐక్యపరచి గాంధీజీని విడుదల గావించడంలోను ఆహారసమస్య పరిష్కరించడంలోను, జయం పొందామా, దేశం జపానుదాడినుండి రక్షింపబడుతుంది. లేదా, జపాను ఫాసిస్టుదాడికి గురికావలసివస్తుంది. ఇంతకన్న జపానుకు దక్కనిబడునుండదు.


స్త్రీల కర్తవ్యం

ఇటువంటి అరాజక పరిస్థితులలో దుర్మార్గులు, దోపిడిగాండ్రు, చెలరేగుతారు. అందరికన్న బలహీనులు నిస్సహాయులు స్త్రీలు గనుక, వారికి ఎక్కువ హాని చేస్తారు. ఈ విషయమే జనవరిలో జరిగిన ఆంధ్ర రాష్ట్ర కమిటీ ప్లీనం సమావేశం ఆంధ్ర మహిళలకు ఎలుగెత్తి చాటింది.

బెంగాలు మలబారులలో స్త్రీలుగూడ తండోపతండాలుగా పురుషులతోపాటు ఆహార సభలలోను, ఊరేగింపులలోనూ పాల్గొంటున్నారు.

★

అబలలా వీరు - ముమ్మాటికి కాదు !



మాతృదేశాన్ని ఫాసిస్టు ప్రమాదాన్నుండి కాపాడడానికి కంకణం కట్టిన చైతన్యవతులు, నేటి ఆంధ్ర యువతులు

బెజవాడలో కమ్యూనిస్టుపార్టీ నడిపిన శిక్షణ శిబిరంలో ఒక దృశ్యం

ఆంధ్ర మహిళలు ఇంకా ఆహార సమస్య ఎంత క్లిష్ట స్థితికి వెళ్ళిందో గ్రహించలేదు. జనాభాలో 100కి 50 మందిగా ఉన్న స్త్రీలు నడుం కట్టనంతకాలం ఆహార సమస్య పరిష్కరింపబడజాలదు. గాంధీజీని సామ్రాజ్యవాదుల ఇనుప కటకటాలనుండి బయటికి తీసుకురాలేం; జాతీయైక్యత సాధింపబడదు; జాతీయ ప్రభుత్వం రాదు; దేశాన్ని జపాను ఫాసిస్టుల బారి నుండి కాపాడనూలేం.

ఆంధ్ర మహిళలలో స్వతంత్రంగా ఉన్న "అదు [illegible] మా [illegible] రుగా" అనే భావంపోవాలి. [illegible] గడితేనేగాని ఆహార సమస్యవల్ల [illegible] అరాజకం, దోపిడీలు ఆగవు. [illegible] సంగామంత ఉంటదని. [illegible] కమ్యూనిస్టుపార్టీచే [illegible] ఆహార సభలలో, ఊరేగింపులలో [illegible] పాల్గొనాలి. ఆహారసమస్యమీద [illegible] లొంగదీయడానికి పురుషులకు [illegible] రైతు, కూలి, కార్మిక, [illegible] బలపరచి, వారివారి కష్టాలు [illegible] సహాయపడాలి. స్త్రీలందరూ మహిళా [illegible].

స్త్రీల అభివృద్ధికి, [illegible] ఆటంకంగా [illegible] దాలు, మూఢ నమ్మ[illegible] టడానికి, స్త్రీల రా[illegible] సంపాదించడానికి, [illegible] ఉత్సాహవతులగు [illegible] ప్రచారక దళాలలో [illegible] సమస్యయొక్క [illegible] సామాన్య స్త్రీల [illegible] మేల్కొలపాలి. [illegible] రులు జరుగకుండా [illegible] ప్రాథమిక చికిత్స, [illegible] రక్షణ, నేర్చుకోవాలి. [illegible] సమయాలలో స్త్రీలను రక్షించాలి.


ఆంధ్ర స్త్రీలను మేల్కొలిపే భారం కమ్యూనిస్టు స్త్రీలమీద, కమ్యూనిస్టుల భార్యలమీద, అక్కచెల్లెండ్ర మీద, ఉంది. ముందు వీరు వాలంటీరు దళాల్లోచేరి, సామాన్య స్త్రీలలో ప్రచారంచెయ్యాలి. వారిని, స్వభావ సిద్ధంగాఉన్న స్తబ్దతనుండి కదల్చాలి. ఎన్ని ఆటంకాలు, కష్టాలు వచ్చినా ఉత్సాహంతో ముందుకు సాగాలి. అప్పుడుగాని స్త్రీలనందరిని కార్యక్రియాలలోకి తీసుకురావడం, ఆహారసమస్యను పరిష్కరించటం, జాతీయ ఐక్యతను సాధించటం, జాతీయ ప్రభుత్వం సంపాదించడం, జపాను ఫాసిస్టులదాడినుండి దేశాన్ని స్త్రీలను రక్షించటం, జరుగదు.

— కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు

నూతన అఖిలభారత రైతు సంఘాధ్యక్షులు

★

కామ్రేడ్



బంకిం ముఖర్జీ

వీరుబెంగాలుశాససభాసభ్యుడు; అఖిలభారత రైతుసంఘానికి పూర్వం సంయుక్త కార్యదర్శిగాను, నిరుడు ఉపాధ్యక్షులుగాను ఉన్నారు. ఈ ఏడాది భారతదేశమంతటికీ బెంగాలులోనే రైతుసంఘ సభ్యులు అత్యధికంగా —83160— జేరారు. శత్రుదాడి ప్రమాదం హెచ్చుగానున్న ఈ పరిస్థితులలో దేశరక్షణ కర్తవ్యం బెంగాలు రైతాంగంపై అధికంగా పడింది. కామ్రేడ్ బంకింముఖర్జీని అఖిలభారత రైతుసంఘానికి అధ్యక్షులుగా ఎన్నుకొనుటద్వారా భారతదేశ రైతాంగమంతా బెంగాలురైతులకు బాసటగా నిల్చుటకు సంసిద్ధతను తెలియజేస్తూవుంది.

★

సప్తమ అఖిలభారత రైతు మహాసభ

పంజాబ్, ఏప్రియల్ 2, 3, 4.

మహాసభను జయప్రదంగా జరపటానికై రాష్ట్రమంతటా రైతువర్కర్లు సభలను జరుపుతున్నారు. ప్రతి జిల్లా సంఘము ఒకకార్యక్రమం వేసుకొని జిల్లాలలో సంచారముచేస్తున్నాయి. అనేక ప్రచారకదళాలు ఏర్పడి తమ యిలాకాలలో ఈ సభనుగూర్చి, ప్రచారం చేస్తున్నాయి. ప్రతిగ్రామంలోనూ సభకు ఫండు, ముఖ్యంగా ధాన్యం ప్రోగుజేయబడు తున్నవి. నిజానికి ఆహ్వానసంఘంపై పెద్దభారం పడ్డది. ఈమహాసభకు రాబోయే ప్రజలకు, ప్రతినిధులకు భోజన వసతు లేర్పర్చాలి. ఈనాటి ఆహారసమస్యవల్లా, ఫాయిదాబేరగాళ్లుధాన్యాన్నిదాచటంవల్లా, ఇదిపెద్ద సమస్య అయినప్పటికీ ఆహ్వానసంఘం వచ్చిన వారందరికీ సంతృప్తిగా భోజనాలు పెట్టుటకై నడుంబిగించింది. పంజాబు సభలెప్పుడూ సంతర్పణలకు ప్రసిద్ధి. ఈ ఆచారాన్ని ఈ ఏడాదీ వదలదలచుకోలేము. ఆహ్వానసంఘం అప్పీలు చేయగానే మారుమూల కెర్నాలు జిల్లానుండి కూడా ధాన్యం ఫండు పంపబడుతోంది. కొన్ని జిల్లాలు తమకిచ్చినకోటాలను మించ నిశ్చయించుకున్నాయి. గూర్జన్‌వాలా జిల్లారైతుసంఘ వయస్సులోచిన్న. పైగా నిర్బంధ విధానం ఎక్కువగా అక్కడనే తాండవమాడింది. వారి కిచ్చినకోటా రు. 75 లు అయినా, 4 రెట్లు ప్రోగుచేస్తున్న దాజిల్లాసంఘం. అదేవిధంగా లాహోరు జిల్లారైతుసంఘం తమకిచ్చిన కోటా రు. 2000 లు మించుటకు నిశ్చయించుకున్నది. ఈ విధంగా కోటాలను మించుటకై అనేక జిల్లాలు పోటీలుపడుతున్నాయి.

సభ జరుగు అమృతసర్ జిల్లాలో విరామం లేకుండా సభలు జరుగుతున్నాయి. ఝంజో గ్రామంలో కామ్రేడ్ అచ్చర్‌సింగ్‌చీనా వెళ్ళి మాట్లాడుసరికి గ్రామపంచాయితీబోర్డు రు. 20 విరాళమిచ్చింది. ముందు ఇంకా ఇస్తామన్నారు. ఈఫండు వసూలుచేయడంతోబాటు వాలంటీర్లను జేర్చడంకూడా జరుగుతోంది. ప్రతిచోట రైతులు భారతదేశం మారుమూలలనుండి వచ్చే రైతునాయకుల సందేశాన్ని వింటానికి, అతిథులకు స్వాగతమివ్వటానికి ఉవ్విళ్లూరుతున్నారు. ఆహ్వాన సంఘం, 7 వ అఖిలభారత రైతుమహా

★ జాతీయ సంక్షోభంనుంచి బయటపడాలంటే

అఖిల భారత కమ్యూనిస్టు పార్టీయొక్క సెంట్రల్‌కమిటీ సమావేశం ఫిబ్రవరి 10 మొదలు 24 వరకు జరిగింది. ఇందులో అన్ని రాష్ట్రకమిటీల కార్యదర్శులు కూడా పాల్గొన్నారు. కాలవశాత్తు గాంధీజీ ఉపవాసవశాం కూడా ఆరోజునే ప్రారంభమయింది. ఇతర దేశభక్తుల్ని కంపింపజేసినట్లు మమ్మల్ని కూడా ఆ ఉపవాసం కంపింప జేసింది. దేశమంతా బాధపడిన విధంగానే మేముకూడ నిపరీతంగా బాధపడ్డాం.

నేను జాతీయ-విద్యాంత రిపోర్టునిచ్చాను. పారిశ్రామికోత్పత్తి గురించి, కార్మిక సంఘాల కర్తవ్యాలను గురించి, కామ్రేడ్ రణదేవ్ రిపోర్టు యిచ్చారు. ఆహారపదార్థాల సమస్యను గూర్చికామ్రేడ్ సర్దేశాయి రిపోర్టు యిచ్చారు.

జాతీయసంక్షోభం

ఆగష్టు 9 వ తేదీని జాతీయోద్యమంలో ఒక నూతనదశ ప్రారంభమయింది. మేము గత సెప్టెంబరులో సమావేశమైనప్పుడు, ఆగష్టు 9 వి ప్రారంభమైన దశను జాతీయ సంక్షోభదశ అని నిర్వచించాము. అప్పుడు మేము ఏమని చెప్పామో ఒకసారి జ్ఞాపకం చేస్తాను. ఇది జాతీయసంక్షోభదశ ఎలాగయిందో పరిశీలిద్దాం.

(1) సామ్రాజ్యవాద పరిపాలకవర్గం భారతీయుల చేతుల్లో అధికారం పెట్టకుండా, తామే వుంచుకోవాలని ఏర్పడిన తీవ్ర రూపాన్ని సూచించుతుంది. ఆగస్టు 9 తో జాతీయ ప్రతిష్టంభనదశ అంతమై విచ్ఛిన్న దశ ప్రారంభమయింది.

మొదట యిది రాజకీయ సంక్షోభంగా ప్రారంభమయింది. కనీవినీ యెరుగనంతటి ఆవేశంలో అత్యధికసంఖ్యాకులైన దేశభక్తులు కొట్టుకు పోయారు. భారత దేశాన్ని రక్షించుతున్నామనే పేరుతో ప్రభుత్వం దేశభక్తులపైని దెబ్బతీస్తోంది. దేశానికి స్వాతంత్ర్యం సంపాదిస్తున్నామనే పేరుతో దేశభక్తులు రక్షణ కేంద్రాలపై దెబ్బతీయ ప్రారంభించారు. నిర్బంధ విధానం సర్వసాధారణమైన దినచర్య అయిపోయింది. దేశభక్తులలో మనోనిబ్బరం నశించి, అశాభంగం ప్రవేశించింది.

దీనికి తోడు

ఈ రాజకీయ సంక్షోభంతోపాటు ఆర్థిక సంక్షోభం కూడా తీవ్రతరమయింది. ఆహార పదార్థాల కరువు ద్వారా ప్రజలందరూ ఇందులో పడ్డారు. ఈ కరువుకి కారణాన్ని నిల్వ వ్యాపారస్తులమీద ఆరోపించింది ప్రభుత్వం. ఇదే నిజమయినట్లయితే, ఈ కరువు పరిష్కారానికి ప్రజలకు, నిల్వ వ్యాపారస్తులకు, మధ్య అంతర్యుద్ధం తప్ప మరోమార్గం ఉండదన్నమాట. తమ ఆరోపణలో ఈ అంతరార్థం ఉందన్న విషయం ప్రభుత్వంయొక్క బుద్ధికి తట్టలేదుకాబోలు! మరో వైపు, నిల్వ వ్యాపారస్థులు ఈ కారణాన్ని ప్రభుత్వం మీద. జాతీయరక్షణకై జాతీయప్రభుత్వ మీయకుండా, బిగించుకొని కూర్చుండడంవల్ల, ప్రతిరాజకీయ పార్టీని, ప్రతి జాతీయ ముఠాను, వీరు దూరంచేసుకున్నారు.

ఇక ఆహారసమస్య విషయం. ఈ సమస్యను సామ్రాజ్యవాదులు పరిష్కరించడంలో తమ అసమర్థతను ప్రదర్శించడంవల్ల, రాజకీయ పరిజ్ఞానంలేనివారు సహితం ప్రభుత్వానికి విముఖులౌతున్నారు. ఆహార సమస్యనే పరిష్కరించలేని వీరు, దేశాన్ని ఎలా రక్షించుతారయ్యా? అని వారడుగుతున్నారు. ప్రభుత్వ యంత్రాన్ని నడిపే నిరంకుశాధికారులు గాఢాసముద్రంలోనుండి బయటపడి, నిర్లక్ష్యభావంతో తెయితక్క లాడుతున్నారు. కార్యశూన్యతలో కాలం గడుపుతూన్నకొద్దీ వారు జాతీయ సంక్షోభాన్ని ఎక్కువ చేస్తూవచ్చారు. కార్యరంగంలో ప్రవేశించినప్పుడల్లా, వారు మన ప్రజాజీవితాన్ని విచ్ఛిన్నం చేస్తూవచ్చారు. ఇప్పుడున్న ప్రభుత్వపు పాలసీ మనదేశాన్ని ఎంత హీనస్థితికి తీసుకొచ్చిందంటే, ప్రభుత్వ యంత్రంలో ఉన్న కొందరు చిత్తశుద్ధిగల వ్యక్తులు, స్థితిగతుల్ని చూచి ఏవగించుకొంటున్నారు. పరిపాలకవర్గంయొక్క అంత్యదశలోనే యిట్టి పరిస్థితి యేర్పడుతుంది రోజురోజుకూ ప్రభుత్వం బలపడకపోవడమేకాకుండా, బలహీనపడుతూ గడగడ వణకుతోంది.

కాంగ్రెసు దేశభక్తులు

ఇక జాతీయోద్యమంలో యీ సంక్షోభంవల్ల ఎట్టి



కా మ్రే డ్

పి. సి. జోషి

ఏర్పడిన యీ నిస్పృహకు కారణం పిరికితనం కాదు. స్పష్టమైన రాజకీయ పంథా తెలియకపోవడం, సరియైన రాజకీయ నాయకత్వం లేకపోవడమే యిందుకు కారణం.

బెంగాల్ పై బాంబులు

వీటివల్ల తేలిన సారాంశం ఏమిటి?

సంక్షోభం యొక్క పునాది పూర్వంకంటె అనేకరెట్లు విస్తరించింది. మొదట్లో చాలామంది దేశభక్తులు మాత్రమే విధ్వంసక చర్యలలోపాల్గొన్నారు. తరువాత క్రమంగా ప్రజాసామాన్యం ఆహార పదార్థాల కరువుద్వారా ఇందులోకి యీడ్వబడింది. అపైని, కార్మిక వర్గమంతా యుద్ధాలవెన్ను సమస్య మీద ఇందులో మునిగిపోవడానికి సిద్ధంగావున్నారు.

సంక్షోభం యొక్క తీవ్రత కూడా పూర్వం కంటె ఎన్నోరెట్లు హెచ్చింది. ఎందువల్లనంటే, ప్రభుత్వం తన మొండిధోరణిని విడిచిపెట్టకుండా, జాతీయ ప్రభుత్వాన్ని నిర్మించకుండా, పూర్వపు స్వార్థపరత్వానికే అంటిపెట్టుకొని కూర్చుంది.

ఈ ధోరణివల్ల ప్రజలందరినీ క్రమక్రమంగా దూరం చేసుకొంటూంది. దేశంయొక్క ఆర్థిక జీవనం ధ్వంస మవుతోంది. ప్రజల మనోనిబ్బరం నశిస్తోంది. ఎటుచూచినా అరాజక పరిస్థితులే గోచరిస్తున్నాయి, ప్రజలు ముందుకు వచ్చి యీ పరిస్థితుల్ని మార్చకపోతే, దేశం అల్లకల్లోలంలో మునిగిపోక తప్పదు!

గత డిసెంబరు - జనవరి మాసాలలో బెంగాల్ మీద కురిసిన బాంబులవర్షం పై యథార్థాన్ని తేటతెల్లంచేసింది. ఆ దాడులవల్ల ఉత్పత్తి స్తంభించిపోయింది, ప్రజల మనోనిబ్బరం ఎంత క్షీణించాలో అంత క్షీణించింది. పరిస్థితులెంతైనా ప్రమాదకరంగా పరిణమించాయి. జాతీయ రక్షణనుగురించి మేమిచ్చిన నినాదం ఎంత సరియైనదో, కాని ప్రజల ఉత్సాహం ఎంత లోపించిందో కూడా ఆ దాడులవల్ల స్పష్టంగా తెలిసింది.


గాంధీజీ ఉపవాసం

ఇట్టి పరిస్థితులలో గాంధీజీ ఉపవాసం ప్రారంభమయింది. దీనివల్ల జాతీయ సంక్షోభంలో మరొక కొత్తదశ యేర్పడింది. జాతీయోద్యమానికి కొత్త చక్కని అవకాశం లభించింది. దేశంలో వ్యాపించిన "పోరాటా"న్ని గురించి గాంధీజీ తెల్పిన అభిప్రాయం, ఇన్నాళ్లనుండి మాపార్టీ తెల్పుతున్న అభిప్రాయం, ఒకటే. స్పష్టంగా చెప్పాలంటే, ప్రధాన బాధ్యత ప్రభుత్వానిదేనని అతడు స్పష్టంచేశాడు.

(మిగతా 5వ పేజీలో)

గాంధీజీ విడుదలయే మార్గం ★

కా మేర్రీ ద్



బి. టి. రణదేవ్

ను స్వార్థచింతతో ప్రవర్తించింది. ఇదే కాంగ్రెసుపై [illegible] పొగించినదానికి కారణం. అది మన జాతీయోద్యమం యొక్క నిర్మాణబలం అంతటిమీద సాగించబడిన దాడి తప్పమరొకటి కాదు. ఆదాడిఎంత యెక్కువ జయప్రదమౌతుందో, అంతయెక్కువగా మనప్రజలలో మనోనిబ్బరం నశించి, అపజయ భీతివ్యాపిస్తుంది

(2) దేశంలో బయల్దేరిన ప్రజావెల్లువ, నాయకత్వంలేని ప్రజలు దేశభక్తితో ప్రదర్శించిన క్రోధావేశమేతప్ప మరొకటికాదు. అయితే, ఆఆవేశాన్ని సంతృప్తిగా తీర్చుకొనే అరాజకచర్యల రూపంలోను, [illegible] క్రియలలోను, పరివింపచడానికి కృషిచేశారు.

ఆగష్టు 9 వ తేదీగడచి 6 నెలలయింది. ఈమధ్యకాలంలో జరిగిన ఘటన లన్నింటినీ మేము అమూలాగ్రంగా పరిశీలించాము. ఈ దశలో జాతీయ సంక్షోభంలో మీద మోపారు. అంటే, ప్రజల ఆకలిమంటలతో చెలగాటలాడుతూ, దేశభక్తి బురఖాకింద తమ అధిక లాభాల ఆర్జనను దాచడానికి ప్రయత్నించడమన్నమాట. దీనివల్ల ప్రజలు తప్పనిసరిగా ఆహారపదార్థాల దోపిడీకి పూనుకుంటారు: వాటివల్ల మొట్టమొదట దెబ్బ తినబోయేది తామే అన్న సంగతి ఈ వర్తకులకు తెలియదు కాబోలు!

కార్మికులు, మన పార్టీ నాయకత్వాన, ఉత్పత్తియంత్రాన్ని ఆపకుండా, నడుపుతూనే వచ్చారు. కాని వారినికూడా ఈ ఆర్థిక సంక్షోభం ముంచివేస్తూంది. ఆహార పదార్థాల ధరలు హెచ్చడంవల్ల కార్మికులకు తగిలిన దెబ్బ పెద్దది. ధరల పెరుగుదల కనుగుణ్యంగా కూలిరేట్లు పెరగడం లేదు. ప్రభుత్వం సకాలంలో ముందుకువచ్చి, ఈ సమస్యను పరిష్కరించలేదు. పూర్వంమాదిరిగానే సమ్మెలను భగ్నంచేయడం, కార్మిక నాయకుల్ని నిర్బంధించడం, మొదలైన చర్యల ద్వారా తన పాతకాలపు పంథానే అనుసరించుతూ వచ్చింది. దేశం అంతటా, అన్ని పరిశ్రమలలోను, సమ్మెలు, వాటంతట అవే ఎలా బయల్దేర సిద్ధంగా వున్నాయో తెలుపుతూ కామ్రేడ్ రణదివే అనేక వివరా లిచ్చారు. ఉత్పత్తి (పారిశ్రామికోత్పత్తి) రంగంలో మరొక ఆగష్టు 9 ప్రారంభం కాబోతున్నదని రుజువు చేశారు.

సామ్రాజ్యవాదుల పంథా

ఈ సంక్షోభం సామ్రాజ్యవాద పరిపాలకవర్గంమీద యెట్టి ఫలితాలను కలిగించిందో, జాతీయోద్యమంమీద ఎట్టి ఫలితాలను కలిగించిందో చూదాం. మనదేశ భవిష్యత్తు యీ ఉభయపక్షం పై ఖరిమీద ఆధారపడియుంది. తాము బయటపడ్డానికిగావి, ప్రజలకు పరిష్కార మార్గం చూపడానికిగాని, సామ్రాజ్యవాదులకు దారి తెన్నూ కనబడ్డంలేదు. సంక్షోభాన్ని తీసుకొచ్చింది వీరు. సంక్షోభంయొక్క ఫలితాలు వ్యాపించుతున్నకొద్దీ, ప్రజలనుండి అంతకంతకు దూరమౌతున్నది ఫలితాలు కలిగాయో చూదాం. కాంగ్రెసు నాయకత్వం ప్రయోగించిన "పోరాటం" అనే బెదరింపు, ప్రభుత్వాన్ని లొంగదీయకపోవడమే కాకుండా, జాతీయోద్యమంలో చీలికలకు కారణమయింది. కాంగ్రెసు దేశభక్తుల మనోనిబ్బరం విపరీతంగా క్షీణించిపోయింది. మొదటిదశలో ప్రజావెల్లువ దానంతట అదే వ్యాపించింది. కాంగ్రెసు నాయకులు, బాధ్యతగల కాంగ్రెసు ప్రచారకులు, అరెస్టు చేయబడ్డారు. తరువాత, దర్జాగా, సోఫాలలో కాలం గడిపే బూటకపు విప్లవకారులు, "కాంగ్రెసు సోషలిస్టు"లనే పేరుతో, తామే "రహస్య కాంగ్రెసు" అని ప్రజల్ని వంచింపసాగారు. కాంగ్రెస్ సంస్థనుండి తొలగించబడి, "పోరాటా"న్ని నడుపుతూన్న ఫార్వర్డు బ్లాకుతో వీరు కలిసిపోయారు.

కమ్యూనిస్టులు - పంచమాంగ దళం

ఈ "పోరాటం" విఫలమయింది. ఎందువల్ల? జయప్రదమైన దేశరక్షణయే ప్రధాన సమస్యగా ఉన్నప్పుడు, దేశమంతటా రక్షణ కేంద్రాలను ధ్వంసంచేసే ఉద్యమం స్వాతంత్ర్యోద్యమం కాజాలదు. కాబట్టి అది విఫలంకాకతప్పదు. ఏపోరాటం సామ్రాజ్యవాదం పై దెబ్బతీస్తుందని ఆవేశపూరితులైన దేశభక్తులు ఆశించారో, ఆపోరాటం మన ప్రజలమీదనే కొనసాగింప బడుతూన్నప్పుడు, మన ఫ్యాక్టరీలలోను, మన కాలేజీలలోనే బాంబులు ప్రయోగించబడుతూన్నప్పుడు, దేశభక్తులు కండ్లుతెరువ ప్రారంభించారు. ఇది స్వాతంత్ర్య పోరాటం కాదని క్రమంగా వారు గ్రహిస్తున్నారు. రెండవ దశలో ప్రజాసామాన్యం పోరాట రంగంలోలేదు. "ఇకమనం చేయగలిగినపని యేమీలే"దని నిస్పృహతో కృంగిపోయే దేశభక్తులకు, సరియైన మార్గమేదో చూపడానికి కమ్యూనిస్టులు ముందుకు వచ్చారు. అయితే, పంచమాంగ దళంవారు కూడా వారిని తమవైపు లాక్కోవడానికి రంగంలో ప్రవేశించారు. కాంగ్రెసు ప్రజాసామాన్యంలో

కమ్యూనిస్టుపార్టీ ఆశయం

దేశభక్తి యుతమైన కర్తవ్యాన్ని నెరవేర్చడమే

(4 పేజీ తరువాయి)

ఇన్నాళ్ళనుంచీ కాంగ్రెసు పేరుతో ఫార్వర్డుబ్లాకువారు, కాంగ్రెసు సోషలిస్టులు, కొనసాగించిన పనులను వ్యతిరేకించారు.

గాంధీజీని విడుదల చేయించామంటే, విధ్వంసక చర్యలను పూర్తిగా బంద చేయించామన్నమాట; తప్పుమార్గాన పడిన దేశభక్తులను పంచమాంగదళం వారి నుంచి వేరుపరచామన్నమాట; ఆహార సమస్యా పరిష్కారానికి కాంగ్రెసువాదుల సహకారం సంపాదించామన్నమాట; [illegible] తొలగించడానికి [illegible] మార్గమైన కాంగ్రెసు-లీగు ఐక్యతకు దాయ [illegible] సాగించడానికి అవకాశం కల్గించామన్నమాట. నేటి పరిస్థితులలో జాతీయ సంక్షోభంలోనుంచి బయటపడటానికి గాంధీజీ విడుదలయే మార్గం.

సామ్రాజ్యవాదుల జైళ్లలో గాంధీజీని యింకా వుంచివేస్తే, సంక్షోభంయింకా తీవ్రమవుతుంది. పంచమాంగదళం, "గాంధీజీ విడుదలకొరకు పోరాటం తీవ్రతరంచే"మనే నినాద మివ్వడానికిఅవకాశం దొరుకుతుంది. విధ్వంసక చర్యలను, అరాజకాన్ని కొనసా[illegible] వ్యాపింపచేయడానికి అవకాశమున్నద మవుతుంది.

గాంధీజీని విడుదలచేయించగలిగామంటే, సంక్షోభంలో నుంచి బయటపడటానికి మార్గం; విడుదల చేయించలేక పోయామంటే మరింత ఊబిలో దిగబడటమన్నమాట!

ఇదే నేడు మన ప్రజలను ఎదుర్కొంటున్న జీవన్మరణ సమస్య. ఆరు రోజులు మేము, గత ఆరు నెలలుగా [illegible] సాగించిన రాజకీయ కృషిని, రాష్ట్రాలవారీగా సింహావలోకనం చేశాం. మేము నెరవేర్చగలిగిన ఫలితాలు, పార్టీపాలసీలో మాకు పరిపూర్ణ ఆత్మవిశ్వాసాన్ని కలుగజేశాయి. ప్రజలలో మా పార్టీ పాలసీని ప్రచారం చేసిన కామ్రేడ్సు, గొప్పతనం తేటతెల్లమయింది.

విషమ పరీక్షలు

మాపార్టీ రెండు విషమ పరీక్షల నెదుర్కోవలసి వచ్చింది. [illegible] ద్వారా మమ్ములను కాంగ్రెసు వారి ఏజంట్లమని నిందించింది; మా ప్రచారకులను అరెస్టు చేసింది; మా అర్గనైజర్లను విచారణైనా లేకుండా డిటెయిన్ చేసింది. సభలు పెట్టుకోవడానికి అనుమతిని నిరాకరించింది. మా పార్టీ పేరును బూటకంగానే వు[illegible] జాతీయోద్యమం అంతటితోపాటు పౌర స్వాతంత్ర్య హక్కులు నిరాకరించ బడుతున్నాయి. పంచమాంగ దళానికి చెందిన దేశద్రోహులు మమ్ములను బ్రిటీషు సామ్రాజ్యవాదుల ఏజెంట్లమని నిందించారు. మా ఆఫీసులపై బాంబులు వేశారు; మా కార్యాలయాలకు నిప్పు అంటించారు; మా కామ్రేడ్సును దొంగతనంగా పొట్లు పొడిచారు. ఈ ఆటంకాలన్నిటినీ ఎదుర్కొని మా పార్టీ అన్నివిధాల వృద్ధి చెందింది. వేగంగా వ్యాపించింది.

పార్టీ అభివృద్ధి

మా పార్టీ సభ్యత్వం రెట్టింపు పెరిగింది. 29 గురు సభ్యులు పార్టీనుండి తొలగిపోయారు. 4,448 క్రొత్త సభ్యులు చేరారు; ప్రస్తుతం 9219 సభ్యులున్నారు. 3,510 సహాయ సభ్యులు ట్రెయినింగ్ పొందుతున్నారు. తమ కాలాన్నంతా పార్టీపనికే వినియోగించే కామ్రేడ్సు 2 వేలమంది వున్నారు.

"పీపుల్సువార్" పత్రిక అమ్మకం నూటికి 124 చొప్పున వృద్ధిపొందింది. అది ఐదు దేశభాషలలో కూడ ప్రకటించ బడుతోంది. మరి 6 దేశభాషా పత్రికలు రాష్ట్ర కమిటీల తరఫున ప్రకటించబడుతున్నాయి. పదకొండు భాషలలో, మొత్తం 65 వేల కాపీలు అచ్చువేయబడుతున్నాయి. కాగితం కరువు లేకపోతే సులభంగా 2 లక్షలవరకు అమ్మకం వృద్ధి చేయవచ్చు.

పార్టీ ప్రచురణలు త్వర త్వరగా ఖర్చయిపోతున్నాయి. కేంద్ర పార్టీ ఒక్కటే 25 పుస్తకాలను, 42 వేల 5 వందల కాపీలు అచ్చువేసింది. దీనిలో నూటికి 92 కు పైగా అపుడే ఖర్చయిపోయాయి.

2 లక్షల పార్టీనిధిని వసూలు చెయ్యాలని నినాద మిచ్చాం. లెనిన్ డే నాటికి 3 లక్షలు వసూలయింది. వివిధ రాష్ట్రాల కామ్రేడ్సు తెచ్చిన లెక్కలనుబట్టి 2 ఈలక్షల ఫండు సులభంగా 5 లక్షలవుతుందని స్పష్టమయింది.

పార్టీ ప్రజలలో పనిచేయడమేగాకుండా, ప్రజలలో వివిధవర్గాలు తమతమ సంస్థలను నిర్మించడానికి సహాయపడింది. వివిధ ప్రజా సంస్థలతో పార్టీకివున్న సంబంధం ఆ ప్రజాసంస్థలతోపాటు బలపడింది.

పార్టీ అనుసరించుతున్న దేశభక్తి యుతమైన పాలసీకి అండగా:

24,610 వాలంటీర్లు ప్రజారక్షణ దళాలలోనూ;
1,97,629 కార్మికులు కార్మిక సంఘాలలోనూ;
2,81,109 రైతులు రైతుసంఘాలలోనూ;
25,822 స్త్రీలు మహిళాసంఘాలలోనూ;
6,400 బాలబాలికలు బాలసంఘాలలోనూ;
సంఘటిత పరచబడ్డారు.

దినదినా అభివృద్ధి చెందుతున్న యీ సంఖ్యలు ఏమి తెలియజేస్తున్నాయి? కమ్యూనిస్టు పార్టీపాలసీ ఒకటే నిజమైన దేశ స్వాతంత్ర్య మార్గమని ప్రజలు క్రమంగా గ్రహించుతున్నారు. ప్రజలమధ్య కామ్రేడ్సు అలసట ఎరుగకుండా గావించుతున్న పని జయప్రదమౌతుందని కూడ ద్యోతకమౌతోంది.

ఫిబ్రవరి 10 వ తేదీ నుంచి 24 వ తేదీవరకు భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ సమావేశం బొంబాయిలో జరిగింది. రాజకీయ, పారిశ్రామిక, ఉత్పత్తి, ఆహార పరిస్థితులను గురించి ఆమూలాగ్రం చర్చించి, ఇకముందు కార్యాచరణకు తగిన నిర్ణయాలు తీసుకున్నారు.

రాజకీయ, నిర్మాణ, పరిస్థితులను గురించి కామ్రేడ్ జోషి రిపోర్టు ఇచ్చారు. ఉత్పత్తి, కార్మిక సంఘ సమస్యలను గురించి కామ్రేడ్ బి. టి. రణదేవ్, ఆహార సమస్యను గురించి కామ్రేడ్ యస్. జి. సర్దేశాయ్ రిపోర్టు లిచ్చారు. ఈ వ్యాసంలో కామ్రేడ్ జోషి ఈ సమావేశాన్ని సింహావలోకనం చేశారు.

దీని ఫలితంగా మనం తీవ్ర సంక్షోభానికి గురియైన కష్టకాలంలో మన దేశభక్తిని ప్రకటించ గలిగాము. విదేశ ప్రభుత్వము, పంచమాంగదళం, దేశాన్ని విచ్ఛిన్నంచేయకుండ కాపాడగలిగాము. దేశభక్తులు జైళ్ళలో బంధింపబడియో, లేక బయట హతాశులై కూర్చున్న సమయంలోనో, జాతీయోద్యమపుగౌరవాన్ని కాపాడగలిగాము. మా ప్రధాన నినాదం: "జయప్రదమైన జాతీయరక్షణకొరకు జాతీయప్రభుత్వాన్ని నిర్మించడానికి జాతీయైక్యత అవసరం." ఈనినాదాన్ని క్రమక్రమంగా దేశస్వాతంత్ర్యాన్ని కోరే అన్ని రాజకీయ పార్టీలు అంగీకరించుతున్నాయి.

ముస్లిం ప్రజల ఆమోదం

జాతీయైక్యతకుపునాదిగా స్వయంనిర్ణయహక్కును అంగీకరించాలనే మా ప్రచారం, ముస్లిం ప్రజల ఆమోదాన్ని పొందింది. చాలమంది లీగు నాయకుల దృక్పథంలో కాంగ్రెసు యెడల సుముఖతను కల్గించింది. జిన్నాసైతం గాంధీజీ విడుదల విషయంలో తాటస్థ్యం వహించాడేగాని, వ్యతిరేకించలేదు.


ఫ్రంటులో మాపాలసీ కల్గించిన దేశభక్తి ఉత్సాహంవల్ల, వెనుకబడిన స్త్రీలుకూడ దేశరక్షణ నిర్మాణాలలో పాల్గొనడానికి ముందుకు వస్తున్నారు. మహిళా సంఘాల సభ్యత్వమంతా, జపాన్ దండయాత్ర ప్రమాదమున్న బెంగాల్, ఆంధ్ర, కేరళ, రాష్ట్రాలకు చెందిన దనే సంగతి గుర్తించవలసిన విషయం. వారిలో అత్యధిక సంఖ్యాకులు రైతాంగానికి చెందినవారు. మలబారులో ప్రజలలో కల్గించినదేశభక్తి, ఉత్సాహాలు, బాలబాలికలను కూడా మన పార్టీ వైపు తీసుకవచ్చాయి. బాల సంఘాలలో సభ్యత్వమంతా ఆరాష్ట్రానికి చెందినదే.

కార్మికవర్గంపై పార్టీకున్న పలుకుబడి వల్లనే ఉత్పత్తి కుంటుబడకుండా చేయగలిగాము. తప్పుపంథా బట్టిన దేశభక్తులకుగాని, పంచమాంగ దళానికిగాని, ఉత్పత్తిని ధ్వంసం చేయడానికి అవకాశమివ్వలేదు. మేము బలహీనంగావున్న అహమ్మదాబాద్‌లోను, కామ్రేడ్సుఅందరిని ప్రవాసానికి పంపిన జెంషెడ్‌పూర్‌లోను, మాత్రం యిందుకు మినహా యింపులున్నాయి.

పారిశ్రామిక ప్రాంతంలో

దేశమంతటా అనేక ప్రాంతాలలో, ముఖ్యంగా పారిశ్రామిక ప్రాంతాలలో, ప్రజలను సంఘటిత పరచి, ఆహారాన్ని ప్రజలకు అందునట్లుచేసి, కరువుదోపిడీలు రాకుండా చేసింది కమ్యూనిస్టుపార్టీ.

జపాన్ బాంబులు పడినపుడు కలకత్తా మరొక రంగూన్ కాలేదంటే, అందుకు మిత్రరాజ్యాల వైమానికుల తరువాత కలకత్తా కామ్రేడ్సును, అభినందించవలసి వుంది. ఆహారం లేకుండానూ, రక్షణలేకుండానూ, చేసిబెంగాల్‌ప్రభుత్వం ప్రజలను కలకత్తా వదలి పారిపోవునట్లుచేసింది. కాని కామ్రేడ్సు ఉత్సాహంతోపనిచేసి అవసరసర్వీసులయినట్రాంవే, ఎలెక్ట్రిసిటీ, పీక్స కొళాయిల కార్మికులను, తమ తమ స్థానాలలో



కా మ్రే డ్

యస్. జి. సర్దేశాయి

నిలబడి, తమ కర్తవ్యాన్ని నెరవేర్చునట్లు చేయగలిగారు. ఏ. ఆర్. పి. (విమానదాడి రక్షణ శాఖ) పనివారిని పారిపోవునట్లు ప్రోత్సహించడానికి పంచమాంగదళం సర్వ శక్తులా కృషి చేసింది. కామ్రేడ్సు తమ స్వీయ ప్రవర్తనద్వారానూ, దేశభక్తి ప్రచారం ద్వారానూ, ఏ. ఆర్. పి. వారుతమ స్థానాలలో నిలబడి కర్తవ్యాన్ని నెరవేర్చునట్లు చేయగలిగారు. పౌరులకు ధైర్యం కలిగించారు.

ఆత్మ విమర్శపై

మేము నెరవేర్చిన కార్యాలను ఆత్మ విమర్శనా దృష్టితో కూడా పరిశీలించాము. మేము యింతవరకు జాతీయైక్యతా పాలసీని ప్రజలలో వ్యాపింప చేయగలిగాము. కాని జాతీయైక్యతను నిర్మించడంలో యింకా జయం పొందలేదు. పరిస్థితులచే నడుపబడుతున్నామే కాని, పడిపడిగా మార్పు చెందుతున్న పరిస్థితులను ఎదుర్కొనడానికి ప్రజలను సన్నద్ధులను చేయలేకపోయాం. ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించలేకపోయాం.

సెంట్రల్ కమిటీ సమావేశం, ప్రజలలో వివిధ భాగాలను కార్యాచరణద్వారా ఐక్యపరచడానికి, తీవ్రమవుతున్న సంక్షోభాన్ని ఎదుర్కోడానికి, పార్టీ సభ్యుల కర్తవ్యాలను స్పష్టంగా చూపింది. దేశ వ్యాపితంగా విరివియైన ప్రజా ఉద్యమాలను నిర్మించుటే నేటి కర్తవ్యం.

గాంధీజీ విడుదలకొరకు ప్రజలందరినీ సంఘటిత పరచాలి. కాంగ్రెసు దేశభక్తులను విధ్వంసక చర్యలతో సంబంధం తెంచుకునేటట్లు చేయాలి. కాంగ్రెసు పేరును వినియోగించుకుంటున్న దేశద్రోహుల్ని, పంచమాంగ దళాన్ని, ప్రజలనుంచి దూరం చేయాలి. ముస్లింలీగ్ అనుచరులలో గాంధీజీ విడుదల కొరకు కృషిచేయాలని నచ్చచెప్పాలి. కాంగ్రెసువాదులలో ముస్లింజాతుల స్వయంనిర్ణయ హక్కును అంగీకరించాలని నచ్చచెప్పాలి.

ఆహారసమస్య

దేశమంతటా ఆహారసమస్యను చర్చించడానికి సభలు జరపాలి. వానితో ప్రజాప్రతినిధులతోకూడిన ఆహార కమిటీలను నిర్మించాలి. వాటిద్వారా జిల్లా అధికారులను కలిసికొని, ఆహారపదార్థాల స్టాకును హస్తగతం చేసికొని, ప్రజలకు పంచడానికి ఆహార కమిటీలకు వాటిని అప్పగించాలని ఒత్తిడిచేయాలి. నరుకును దాచకూడదని ప్రచారంచేసి, [illegible] నిల్వచేసిన సరుకును బయటికి [illegible] చేయాలి.

కరువును పరిష్కరించే [illegible] కోసమే కాదని ప్రజలలో విరివిగా ప్రచారం [illegible]చాలి. ప్రజా ఐక్యత ద్వారానే ప్రజలకు ఆహారం సంపాదించగలమని తెలియజేయాలి.

అధికోత్పత్తి

ఉత్పత్తిని వృద్ధిచేయడానికి పారిశ్రామిక కేంద్రాలలో సభలుజరిపి, కార్మికులకు, ఉత్పత్తిని వృద్ధిచేయడము దేశభక్తితో కూడిన కర్తవ్యమని నచ్చచెప్పాలి. ఉత్పత్తిని వృద్ధిచేయడం తమ హక్కులకు విరుద్ధం కాదనీ, ఉత్పత్తిని అర్గనైజుచేయడం, అకస్మికసమ్మెలు ఉత్పత్తిని కుంటు పరచకుండా చేయడానికి అవసరమనీనచ్చచెప్పాలి. కార్మికులందరినీ సమీకరించి, ప్రభుత్వ యంత్రంపై ఒత్తిడిచేసి, ఉత్పత్తి ఆగకుండానే కార్మికుల హక్కులను సంపాదించడానికి కృషిచేయాలి.

ప్రతి జిల్లాలోనూ రైతు సభలు జరిపి, పంటలను అధికంగాపడించకపోతే దేశంలోవ్యాపించుతున్న కరువును తొలగించడానికి గాని, పల్లెకు - పట్టణానికిమధ్య రానున్న అంతర్యుద్ధాన్ని ఆపడానికిగాని, మార్గంలేదనినచ్చచెప్పాలి. అధిక పంటలను పండించి, ప్రజలకు ఆహారాన్నివ్వాలనీ, జాతీయైక్యతను నిర్మించడానికి సాయపడాలనీ, నచ్చచెప్పాలి. ప్రతిప్రాంతంలోనూ అధిక పంటలను పండించడానికి వివరాలతో కూడిన కార్యక్రమాన్నివ్వాలి. రైతులు పండించే సరుకుకు న్యాయమైన ఖరీదులను నిర్ణయించాలని ప్రచారం చేయాలి.

సెంట్రల్ కమిటీ గత సమావేశంలో (సెప్టెంబరు) జాతీయైక్యత ఉద్యమాన్ని నిర్మించడానికి కావలసిన నినాదాలిచ్చింది. దాని ద్వారా పార్టీలో రాజకీయైక్యత ఏర్పడింది. మన కామ్రేడ్సు దేశభక్తులతో, విధ్వంసక చర్యలు నిరుపయోగమనీ, జాతీయైక్యత ఒకటే స్వాతంత్ర్యానికి మార్గమనీ, వాదించ గలిగారు. ఈ సమావేశం జరిగేటప్పటికి 6 నెలలు గడచిపోయింది. మన జాతీయ జీవితానికి వాటిల్లిన ముప్పు యింకా తొలగలేదు. సెంట్రల్ కమిటీ యీ సమావేశంలో చేసిన నిర్ణయాలు మన పార్టీని కేవలం రాజకీయ ప్రచారదశ నుండి ముందుకు తీసుకుపోయే కార్యక్రమమిచ్చింది. జాతీయైక్యతను నిర్మించడానికి, సులభమైన కార్యాచరణ విధులను నిర్ణయించింది. జాతీయోద్యమంలో మన కృషిద్వారా దేశభక్తులందరి సహాయంతో బ్రహ్మాండమైన శక్తిని నిర్మించి, మన ప్రజలను ప్రస్తుత సంక్షోభమ్నుంచి రక్షించి, విజయంవైపు నడవడానికి కార్యక్రమమిచ్చింది.

ఈ కర్తవ్యాలను నెరవేర్చడంలో మేము ప్రజలందరి సహకారాన్ని, దేశభక్తులందరి సహాయాన్ని, వారి సంస్థలయొక్క సహాయాన్ని, అపేక్షించుతాము. గత ఆరునెలల అనుభవంవల్ల, వారు క్రమంగా మాతో కలసిపనిచేస్తారని విశ్వాసం కలిగింది. ఏమంటే, ఐక్యతలేనిదే ప్రజలకు తిండి, నిత్యావసరాలు, రక్షణ కూడ లేదని దేశభక్తులంతా తెలిసికుంటున్నారు.

మన నినాదాలు

— కార్యాచరణద్వారా జాతీయైక్యతను నిర్మించడానికి ప్రజలను సమీకరించాలి.
— జాతీయైక్యత నిర్మించడానికి ప్రజాసంస్థలను బలపరచాలి.
— కమ్యూనిస్టుపార్టీని జాతీయైక్యతను నిర్మించే ప్రజా పార్టీగా వృద్ధిచేయాలి.

కార్యాచరణద్వారా ప్రధాన రాజకీయసంస్థలయిన కాంగ్రెసు - లీగుల మధ్య ఐక్యతను నిర్మించడానికి కమ్యూనిస్టుపార్టీ కృషిచేస్తుంది. తద్వారా విషమపరిస్థితి సమయంలో సోదర పార్టీల యెడ తనదేశభక్తి యుతమైన కర్తవ్యాన్ని నెరవేర్చడమనే ఉన్న ఆశయం తప్ప, మరెట్టి సంకుచితవాంఛ కమ్యూనిస్టుపార్టీకిలేదు.

దేశరక్షణకు రు. 200 కోట్లు

ఈ సంవత్సరపు ఆదాయ వ్యయ పట్టిక

ఫిబ్రవరి 27వ తేదీని కేంద్రీ శాసన సభలో [illegible] రెయిస్మన్ [illegible] 1943-44 వ సంవత్సరపు బడ్జెటును ప్రవేశపెట్టారు. [illegible] ఆదాయం సుమారు రు 200 కోట్లు. [illegible] రు 260 కోట్లు. [illegible] దేశరక్షణకు ప్రత్యేకంగా రు 200 కోట్లు ఖర్చు పెట్టబడుతుంది. తరుగుదల రు 60 కోట్లలో రు 40 కోట్లు అప్పులవల్లను, రు 20 కోట్లు అదనపు పన్నులవల్లను [illegible] నిర్ణయించడమైనది.

ఇప్పటి రక్షణ సన్నాహాలు చాలవు

[illegible] సభ్యుడిచ్చిన లెక్కల ప్రకారం, గత సం [illegible] 70,000 మంది చొప్పున కొత్త [illegible] చేర్చుకుంటున్నారు. పారిశ్రామిక కొత్త [illegible] కేంద్రాలు నిర్మించబడ్డాయి. శత్రుభయం [illegible] తగ్గడంవల్ల ఇతర దేశాలనుంచి సైనికుల్ని [illegible] వచ్చింది. యుద్ధనౌకల సంఖ్య, నౌకా [illegible] సంఖ్య ఎక్కువ చేయబడ్డాయి. విమాన దళాలను [illegible] వరకూ వృద్ధిచేయబడుతూంది.

మనదేశంయొక్క అనేకవేలమైళ్ల కోస్తాను, 40 [illegible] ప్రజల ప్రాణాల్ని, [illegible] ఫాసిస్టు శత్రువుల్ని [illegible] చేయడానికి, పైరక్షణ సన్నాహాలు [illegible] భావించరు. కాని, ప్రభుత్వ సభ్యుడు యీ క్రింది మాటలతో మనల్ని [illegible] : "ఇండియాను రక్షించే [illegible] అవసరమవుతాయో, వాటిని [illegible] 1943-44 వ సంవత్సరంలో దేశంలో [illegible] దళాలన్నీ సరిపోతాయి." విమాన దళం [illegible] రెయిస్మన్ యిలాచెప్పారు: "ఈకృషి [illegible] ఎట్టి ప్రమాదాలనైనా మనం ఎదుర్కోడానికి [illegible] సంపాదించే సమయం అవన్నమా [illegible] బర్మాలోను - ఇతరచోట్ల శత్రు [illegible] యెక్కువనష్టం కలిగించగల [illegible] దగ్గర కొస్తున్నాయి." కేవలం 7 విమాన [illegible] శత్రుదాడుల్ని ఎదుర్కొంటూ, బర్మాపై [illegible] సాగించడం ఎంత దుర్లభమో [illegible] ప్రజల సహకారంతో, ప్రజా సైన్యాన్ని నిర్మించక పోతే, భారతదేశరక్షణ సాధ్యం కాదు. మన దేశాన్ని మనం రక్షించుకొంటున్నామనే [illegible] ప్రజల్లో కలిగేటట్లు చేయకపోతే, ఫాసిస్టు రాక్షసుల [illegible] దుర్లభం.

ప్రజల సహకారం లేనిదే సైన్యాలు శత్రు [illegible] పోరువల్ల గాని, అవసరమైనప్పుడు వెనక్కు తగ్గడంగాని, ఎలా సాధ్యంకాదో కొందరు మిలిటరీ అధికారులే అంగీకరిస్తున్నారు. కేవలం సైనిక బలంమీద ఆధారపడడం ఎంత తెలివితక్కువ! అక్షరాజ్యాలు యీ రోజున వెనుకడుగు వేస్తున్నాయి. బర్మాప్రజల్ని [illegible] నేయడానికి, ఇండియా [illegible] కొన్ని లక్షలమంది సైనికులతో [illegible] పాగించవలసిన సమయం [illegible] సైనా ప్రజలు ఆయుధాలు [illegible] స్వాతంత్ర్యం [illegible] స్వాధీనం చేసుకో [illegible] ఇవన్నీ నెరవేరాలంటే, ఇప్పుడున్న [illegible] ప్రభుత్వంస్థానే వివిధ జాతీయ పార్టీలతో కూడిన (కాంగ్రెసు - ముస్లింలీగ్ మొదలైనవి) జాతీయ ప్రభుత్వం వుండాలి. అప్పుడే ప్రతి యువకుడు సైన్యంలోగాని, నౌకాదళంలోగాని, విమాన దళంలోగాని చేరి దేశ భక్తిపూరితమైన ఉత్సాహంతో ఫాసిజాన్ని ఎదుర్కొనగల్గుతాడు.

రక్షణ ఖర్చులు

బడ్జెట్లో రక్షణకై అంచనావేయబడ్డ ఖర్చు మొత్తం రు. 200 కోట్లు. సాధారణ పరిస్థితులలో యిది విపరీత మొత్తమే అయినప్పటికీ, నేడు ప్రజాయుద్ధంలో ప్రజలకు సంపూర్ణ విజయం లభించేటందుకు ఇంతకంటె ఎక్కువ ధనమైనా భరించాలి. అయితే, దీనిని వసూలుచేసే పద్ధతులలో తీవ్రమయిన మార్పులవసరం. ఒక్కొక్క తరగతి ప్రజలు ఎంతెంత మొత్తాన్ని భరించగలరో, వారి వారి శక్తివిభక్తి వసూలు చేయాలి. సంస్థానాధీశులమీద, జమీందార్లమీద, అధిక లాభాలను సంపాదించే వర్తకులమీద, ఇప్పటికంటె ఎక్కువభారం వేయాలి. మధ్యతరగతి ప్రజలమీద, రైతులమీద, కూలీల మీద, ఇప్పటికంటె తక్కువభారం వేయాలి. ప్రభుత్వ సభ్యుడు "అధిక మొత్తాలను అదనంగా గుంజడం సాధ్యంకానిపరిస్థితి యేర్పడిం"దనిచెప్పాడు. కాని, పై పద్ధతి ననుసరించి పన్నులు విధిస్తే, యుద్ధ కృషి ఇప్పటికంటె బాగా వృద్ధి అవుతుంది.

సివిల్ రక్షణ

ఎ. ఆర్. పి శాఖలో 3½ లక్షలమంది ఉన్నారనీ, 2000 మంది ఆఫీసర్లకు తరిఫీదు యివ్వబడిందనీ, 5 కొత్త తరిఫీదు కేంద్రాలు నిర్మించబడ్డాయనీ, ప్రభుత్వసభ్యుడు వివరించాడు. సివిల్ రక్షణకు మొత్తం రూ 7 కోట్లు ప్రత్యేకించబడుతోంది. యుద్ధఅలవెన్సులకై రు 1,70 లక్షలు, కాందిశీకుల రక్షణకు రు 1 కోటి, ప్రత్యేకించబడుతోంది. కాని ఈయేడు మొత్తం సివిల్ రక్షణ ఖర్చులలోనుండి రు 2½ కోట్లు తగ్గించబోతున్నామని రెయిస్మన్ తెలియజేశాడు. శత్రువు యీ మధ్య వెనక్కు తగ్గడంవల్ల ఈ ఖర్చును ఇంకా తగ్గించవచ్చునంటూ అతడు బుకా లెగురవేయడం సంకుచితమైన సామ్రాజ్యవాద పంథాను సూచిస్తోంది. ఆధునిక యుద్ధాలలో సివిలియన్ ప్రజలకు వాటిల్లే నష్టం ఎంత ఎక్కువో ప్రతిరోజూ మనం వింటూనే వున్నాం. అలాంటప్పుడు యీశాఖను ఇంకా వృద్ధి చేయడంపోయి, తగ్గించివేయడం ఘోరం. జాతీయ ప్రభుత్వం ఏర్పడితేనే ఈసమస్య లన్నింటినీ చక్కగా పరిష్కరించు కొనగలుగుతాం.

కొత్తపన్నులు

అన్నిరకాల ఆదాయపు పన్నులవల్ల రు 95 కోట్లు. ఎగుమతి దిగుమతి పన్నులవల్ల రు 30 కోట్లు. రైల్వేల వల్ల రు 27 కోట్లు, ఉప్పుపన్ను వల్ల రు 11 కోట్లు. నల్లమందుమీద రు 1 కోటి. పోస్టు టెలిగ్రాఫ్ శాఖల మీద రు 7 కోట్లు. ఇతర మార్గాలద్వారా రు 27 కోట్లు. మొత్తం సుమారు రు 199 కోట్లు ఆదాయం. ఖర్చు రు 260 కోట్లు అంచనా వేయబడింది. రు 60 కోట్ల తరుగుదలలో రు 40 కోట్లు ఋణాలవల్ల, రు 20 కోట్లు పన్నులవల్ల భర్తీ చేయాలని ప్రభుత్వం నిశ్చయించుకొంది. ఈ రు. 20 కోట్లలో రు. 7 కోట్లు ఇన్‌కంటాక్సు రేట్లను హెచ్చించడంవల్లను, రు. 10 కోట్లు పొగాకు ఉత్పత్తి మీద పన్ను విధించడం వల్లను, రు 1½ కోటి పోస్టల్ 'వనస్పతి' అనే పదార్థం (నేతికి బదులుగా వాడుతారు) మీద పన్ను వేయడం వల్లను, రు 1½ కోటి పోస్టల్ రేటు - టెలిఫోన్ రేట్లు హెచ్చించడంవల్లను లభిస్తాయి. ప్రతి వస్తువుయొక్క ధర దారుణంగా పెరిగిపోయిన యీ రోజులలో పై పన్నులు పేద ప్రజల్ని, మధ్య తరగతి ప్రజల్ని, బాధించకమానవు (ఏ పేటా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా ప్రజలపై విధించుతూన్న పన్నుల భారం ఇదివరకే ఎక్కువ అయిందనుసంగతి మరువకూడదు). ఇన్ని పన్నులు విధించినప్పటికీ రు 40 కోట్లు అప్పు తీసుకోవలసిన అవసరం ఏర్పడింది. ప్రజల శక్తి అనుగుణ్యమైన రీతిని పన్నులు విధించకపోతే ఇలాగే ప్రజల అసంతృప్తి ఒకవైపున, ఆదాయ - వ్యయాల మధ్య సమన్వయం కుదరకపోవడం మరొకవైపున సంభవిస్తాయి.

ఆహార సమస్య

ఆహార పదార్థాల అధికోత్పత్తికి రు. 50 లక్షలు ప్రత్యేకించ బడినదని ప్రభుత్వసభ్యుడు తెలియజేశాడు. దేశం మొత్తంమీద సాగుకు లాయకీ అయిన బంజర్లు వగైరా భూమి సుమారు 9 కోట్ల యకరాలుంది. దీన్ని సాగులోకి తీసుకొచ్చి, అధికోత్పత్తిని ప్రోత్సహించాలంటే, ప్రభుత్వం కొన్ని ప్రధాన కర్తవ్యాలు నెరవేర్చాలి:

1. భూస్వాముల, జమీందార్ల, ప్రభుత్వ స్వాధీనంలో వున్న బంజరు భూములన్నింటినీ ఉచితంగా వ్యవసాయ కూలీలకు - పేదరైతులకు యిప్పించాలి. వారిపై పెనాల్టీలు, నోటీసులు జారీచేయకూడదు.
2. 6 నెలల పంటలస్థానే 3 నెలల పంటలు పండించడాని కవసరమైన వసతులు, ఎరువులకప్లయి అప్పులు, కల్పించబడాలి.
3. ప్రస్తుతం 2 పంటలు పండించే ప్రదేశాలలో అపరాధపు శిస్తులు విధించకూడదు.
4. సంవత్సరానికి 2, 3 పంటలు పండించే ధాన్యాలకు ప్రభుత్వం మామూలు ధరలనే యిస్తామని గ్యారంటీచేయాలి. ధాన్యానికి కనీసధరలను నిర్ణయించాలి.
5. మెట్టప్రాంతాలలో పంటచెరువు లన్నింటినీ జమీందార్లు-ప్రభుత్వం సాగు రోజులనాటికి పూర్తిగా మరమ్మతులు చేయించాలి. ఇందుకయ్యే అదనపు ఖర్చులు రైతులపై విధించకూడదు.

అంతేగాని, అధికోత్పత్తికి రు 50 లక్షలు ప్రత్యేకించుతున్నామని ప్రజల్ని సంతృప్తి పరచ ప్రయత్నించడం నిష్ప్రయోజనం.

ఇంగ్లండులో ప్రజలు ఆహారపదార్థాలకు ఇంచుమించు పూర్తిగా విదేశాలపై ఆధారపడి యుండేవారు. ఇప్పుడో? తమకు కావలసిన ఆహారపదార్థాలలో మూడింట రెండు భాగాలు ఇంగ్లండులోనే పండించుకొంటున్నారు. ఇందుకు కారణం ప్రభుత్వం యిచ్చే ప్రోత్సాహం. మన దేశంలోకూడా అధికోత్పత్తి జరగాలంటే జాతీయప్రభుత్వం ఉండాలి. ఇందుకై అన్ని పార్టీల ప్రజలు కలిసి పనిచేయాలి.

ఆహార పదార్థాల సమస్యకూ, యుద్ధగతికీ ఎంత దగ్గర సంబంధం ఉన్నదో ఇండియా ప్రభుత్వం గ్రహించడంలేదు. ఆహార పదార్థాల కరువువల్ల దేశమంతట అరాజకం వ్యాపిస్తే ప్రభుత్వ సభ్యుని రు 200 కోట్ల మిలిటరీ బడ్జెటువల్ల ఎట్టి ప్రయోజనం ఉండదు. వెనకడుగువేసే అక్షరాజ్యాలు అకస్మాత్తుగా దేశం మీదికి దుముకవచ్చు. ఆకలి బాధకు నిలువలేని ప్రజాసామాన్యం ఆ సమయంలో పంచమాంగదళానికి చక్కగా వినియోగపడగలరు. అట్టి ప్రమాదం జరుగకుండా ప్రజలు జాగ్రత్తపడాలి. సామ్రాజ్యవాదులకు ఈ సమస్యను పరిష్కరించగల శక్తి సామర్థ్యాలు లేనట్లు స్పష్టపడింది. కనుక ప్రతి పార్టీకి చెందిన ప్రజలు ముందుకు వచ్చి, ఏ గ్రామానికా గ్రామంలోను, ఏ పట్టణానికా పట్టణంలోను ఆహార కమిటీలను నిర్మించుకొని, వాటిద్వారా ప్రభుత్వాన్ని లొంగదీయవలసియుంది.

1943-44 సంవత్సరపు బడ్జెటు అంచనా

ఆదాయం	లక్షల రూపాయలు	వ్యయం	లక్షల రూపాయలు
ఎగుమతి - దిగుమతి పన్నులు	30,00	దేశరక్షణకు (రివెన్యూనుండి)	182,81
అదనపు లాభాలపన్ను	40,00	దేశరక్షణకు (పెట్టుబడి)	16,85
ఇన్‌కంటాక్సు, కార్పొరేషన్ టాక్సు	55,00	ఎ. ఆర్. పి. రక్షణకు	7,00
నల్లమందు మీద పన్ను	1,00	యుద్ధ అలవెన్సులకు	1,70
రైల్వేబాండ్లపై బ్రిటిష్ ప్రభుత్వం ఈయవలసిన వడ్డీ	87	కాందిశీకుల రక్షణకు	1,00
రైల్వేల ఆదాయం నుండి కేంద్ర ప్రభుత్వానికి యివ్వబోయే మొత్తం	27,10	ఇతర సివిల్ ఖర్చులు	50,23
పోస్టు - టెలిగ్రాఫ్ శాఖలు	7,00		
ఉప్పు పన్ను	11,00		
పంచదారపై ఎక్సైజు పన్ను	83		
ఇతర సరకులపై ఎక్సైజు పన్ను వగైరా	26,50		
రు.	199,30	రు.	259,59

సమయ మోయ్!

(వి. యస్. ఆర్. శర్మ-కె. వెంకటేశ్వరరావు)

సమయోద్యోగీ!
ఫాసిస్టు ఘాతకులకు
ఫాసిస్టు ఘాతుకులకు

వీ
పులకిత హృదయం
పొంగిన రక్తం
పని చూపే సమయమోయ్!

పిరంగి గుండ్లను భరించినైనా
పటాపంచలుగచేసే

వీ
పూర్వ శౌర్యం
గెరిల్ల యుద్ధం
మరల చూపే సమయమోయ్!

ముస్లిం హిందూ భేదాల్ మరచి
మరుగజాగిన

వీ
స్వతంత్ర కాంక్ష
స్వదేశ దీక్ష
వ్యక్తపరచే సమయమోయ్!

ఆకలిమంటలలో ఆక్రందించే
ఆహారహీనులకు

వీ
మనసువిప్పి
తెలియజెప్పి
ఐక్యతకూర్చే సమయమోయ్!

పరదేశాల్ చూపే పిచ్చియెరలకు
పరుగులెత్తక

వీ
స్థానంకొరకై
దేశంకొరకై
రణమువదూకే సమయమోయ్!

కార్మిక రంగం

ఏమూరు బియ్యపుఫ్యాక్టరీలు మొత్తం 21 ఉన్నాయి [illegible]. వీటిలో 20 'ఫ్యాక్టరీ వర్కర్సు యూనియన్'లో చేరాయి. టెక్నికల్ శాఖవారంతా చేరారు. మిగిలివున్న ఒక ఫ్యాక్టరీకూడ చేరే స్థితిలోవుంది. యూనియన్ ఏర్పడి ఏడు మాసాలే అయింది - అప్పుడే ఇంత చక్కని ఫలితం.

ఈ ఫ్యాక్టరీలలో 25, 30 సంవత్సరాల సర్వీసు [illegible] ఇష్టంలేకపోయినట్లయితే యజమాని నిర్దాక్షిణ్యంగా పనిలోనుంచి తీసివేయడం; ప్రతి ఫ్యాక్టరీలోను తక్కువమందిచేత పనిచేయించడంవల్ల నిరుద్యోగం వ్యాపించడం; ఈ నిరుద్యోగాన్ని అవకాశంగా తీసుకొని అధికారులు పనివాళ్ళలో పోటీలుపెట్టి జీతాలు తగ్గించడం; పెద్దవాళ్ళను తొలగించి, చిన్నవాళ్ళతో పని సాగించడం; ఇలాంటి పరిస్థితులు కార్మికుల నందర్నీ ఏకంచేశాయి. యూనియన్ వుంటేనే [illegible] పరిస్థితులు తొలగవని గుర్తించారు.

యూనియన్ ఏర్పడిన ప్రారంభంలోనే కనకదుర్గ [illegible] చమురుఫ్యాక్టరీలో అయిదుగురు పనివాళ్లను పనిలోనుంచి తొలగించారు. కార్మికులు సమ్మెకు సిద్ధపడ్డారు. కాని యజమానులు రాజీకివచ్చి, అయిదుగురిని తిరిగి పనిలోకి తీసుకోవడంవల్ల సమ్మె తప్పింది. తరువాత శ్రీ సీతారామాంజనేయ రైస్ మిల్లులో ఇలాంటి ఘటనే జరిగింది. వీటివల్ల కార్మికులలో ఐకమత్యం ఏర్పడింది; తమ యూనియన్‌ని అభివృద్ధి [illegible] దీక్ష బలపడింది.

ఈ కరువు రోజుల్లో జీవితావసరాలకు తగిన జీతం సంపాదించడం కోసం కార్మికులంతా ఈ మధ్య సమావేశమై ఇప్పుడున్న జీతాలపైని రూపాయికి నాలుగణాల చొప్పున హెచ్చుదల కావాలని కోరుతూ, దాని విషయమై తగిన కృషిచేయడానికి ఒక కమిటీని ఏర్పాటు చేశారు. మూడు నాలుగు ఫ్యాక్టరీలలో తప్ప మిగిలిన వాటిన్నిటిలోను పెద్దజీతాలకే మేస్త్రీలకు [illegible] మూడణాల చొప్పున, మిగిలిన వారికి నాలుగణాల చొప్పున జీతాలు పెరిగాయి. మిగిలిన ఫ్యాక్టరీలలో కూడా ఇలాగే జరుగుతుందని నమ్మకం వుంది. ఈ విజయం కార్మికులలో ఎంతో ఉత్సాహాన్ని కలిగించింది. కార్మికులందరూ సంఘటితమై కృషి [illegible] సాధించలేని వేదీ వుండదు.

కృష్ణా సెంట్రల్ డివిజన్ పి. డబ్ల్యు. డి. వర్కు [illegible] యూనియన్ [illegible] ఎప్పటికీలేదు. రెండేళ్ల [illegible] యూనియన్ ఏర్పరచుకున్నారు. కాని, దీనిని గుర్తిస్తే తమ హోదాకే భంగం అనే ధోరణిలో ఉన్నారు అధికారులు. ఇదివరకే పనివారికి 4-8-0 అలవెన్సు ఇచ్చేవారు. అందులో ఒక రోజు నాగా అయితే, ఒక వారంరోజుల అలవెన్సును మినహాయించేవారు. ఈ పద్ధతి మానివేయాలనీ, ఇకమీదట 8-0-0 అలవెన్సు ఇప్పించాలనీ, రోజుకు నాలుగణాలు హెచ్చు జీతం ఇవ్వాలని అసిస్టెంటు ఇంజనీరుని కోరారు. అయన యూనియన్‌తో మాట్లాడనన్నాడు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు అదే మాటన్నాడు. సూపరింటెండెంటు ఇంజనీరు మాత్రం యూనియన్‌ను అంగీకరించి, విచారణ చేస్తానన్నాడు. పిఫ్ ఇంజనీరుని కలుసుకోబోగా, అయన వెంటనే తనక్రింద అధికారులతో వ్రాసి, ఏ రోజు నాగా అయితే ఆ రోజుకే అలవెన్సు తగ్గించేలా చేశాడు. అలవెన్సు మరి కొంత రూపాయలు హెచ్చించాడు. ఈ విజయం ఫలితంగా కార్మికులు తమ యూనియన్‌యొక్క విలువను గుర్తించి, ఇంతవరకు చేరనివారుకూడా సభ్యులుగా చేరారు.

తాడికొండలో ఐ. యల్. టి. డి. పుగాకు కంపెనీ యజమానులు, పనివాళ్ళంతా ఐకమత్యంగా వుండడం చూసి, దాన్ని భగ్నంచేయడానికి తంటాలు పడ్డారు. కూలీలలో కొంతమంది అమాయకులకు ఎక్కువ జీతాలిచ్చి మొదట, మెల్లగా వాళ్ళ కంట్రాక్టును రద్దుచేసి, తరువాత పాత కూలీలందరినీ తొలగించి కొత్తవాళ్ళను పెట్టుకున్నారు. వెంటనే కూలీలు అక్కడి కమ్యూనిస్టుపార్టీ ఆఫీసుకు వెళ్ళి సంగతంతా చెప్పారు. ఒక కామ్రేడ్ వెంటనే పంచాయితీబోర్డు అధ్యక్షుని సహాయంతో కూలీలందరినీ సంఘటితపరచి కంపెనీ యజమానిదగ్గరకు వెళ్ళాడు. యజమాని మొదట పెడసరంగా మాట్లాడినా, కూలీలంతా ఏకమై వుండటాన్ని గుర్తించి చివరకు లొంగిరాక తప్పిందికాదు. తీసివేసిన 89 గ్గురిని మళ్ళీ పనిలోనికి తీసుకున్నారు.

★

కొత్త

జనార్దనపురంలో మలిరెడ్డి రాఘవరెడ్డిగారు కొత్త ఇంటిలో ప్రవేశించే సందర్భంలో మునుపటి మాదిరి దారాలను వదిలి, అందుకయ్యే ఖర్చుతో స్థానిక కమ్యూనిస్టులకు టీపార్టీ ఇచ్చి, పార్టీకి 40-0-0 విరాళమిచ్చారు.

రైతుసంఘ ఎన్నికలు

ది 14-2-43న అనంతపురంలో జిల్లా రైతుసంఘ సాధారణసంఘసభ్యుల సభ జరిగింది. రాష్ట్ర రైతుసంఘ ప్రతినిధి కామ్రేడ్ సంకూరి ప్రసాదరావు అధ్యక్షత వహించారు. ఈ క్రింది వారు కార్యవర్గసభ్యులుగా ఎన్నుకోబడిరి. అధ్యక్షులు బి. ఎరుస్వామిగారు; ప్రధానకార్యదర్శి - బి. సదాశివన్‌గారు. సభ్యులు పి. లక్ష్మయ్య, యం. కె. దాసప్ప, గొట్టిపాటి సుబ్బారాయులు, వి. ఆదినారాయణరెడ్డి, కె. సుబ్బారెడ్డి, కొండూరి నారాయణ, యన్. గణేనాయక్‌గార్లు. గాంధిజీని వెంటనే విడుదలచేయమని వైస్రాయిని కోరుతూ ఆహారపదార్థాలు గ్రామానికి సరిపోవునన్ని నిల్వచేసుకోమని రైతులను హెచ్చరిస్తూ తీర్మానాలు చేయబడినవి. రాయలసీమ కరువునివారణ కమిటీకి బి. సదాశివ్, బి. ఎరుస్వామిగార్లు ఎన్నుకోబడిరి.

పశ్చిమగోదావరి

27-2-43న చినచింత్రకొలనులో సభజరుగునని ప్రకటింపబడింది. కాని సభజరుగుటకు [illegible] గంట ముందుగా పోలీసులు వచ్చి [illegible] క్రింద నిషేధించుటచే సభను [illegible] మార్చవలసి వచ్చింది. కామ్రేడ్ [illegible] సూరపరాజుగారి అధ్యక్షతను సభ [illegible] నూతన కార్యవర్గసభకు ఈ క్రింది[illegible] బడిరి. అధ్యక్షులు పేరిచెర్ల వెంక[illegible] కార్యదర్శి, కృత్తివెంటి వెంకటేశ్వ[illegible] సహాయ కార్యదర్శి, అల్లూరి [illegible] సభ్యులు, కె. రామకృష్ణారెడ్డి, [illegible] అప్పారావు, సఖినేటిపల్లి సోమరాజు, [illegible] సూర్యనారాయణరాజు, [illegible] మద్దా వెంకటసోమరాజుగార్లు.

ఏలూరు కాల్వమరమ్మతులను గూర్చి [illegible] లేరు, పోలవరం ప్రాజెక్టులమ[illegible] కృత్తి స్కీముపై పాగటిప[illegible] చిన పెనాల్టీలను గూర్చియు, [illegible] నిల్వచేసికొన వలసిన అవసరాన్ని [illegible] తీర్మానములు చేయబడెను.

★

బియ్యంకోసం రాయబారం

ఏలూరులో ప్రజల అవసరాలకు చాలినన్ని బియ్యం కంట్రోలు ధరలలో దొరకడంలేదు. ఇంకా ఎక్కువ బియ్యం సప్లయి చేయవలసిందిగా రెండువేల సంతకాలతో అర్జీలను పట్టుకొని ఇటీవల కార్మికసంఘ కార్యదర్శి కలెక్టరుదగ్గరకు వెళ్ళారు. ఇప్పటికే చాల నష్టం వస్తూంది - ఇంకా ఎక్కువ సప్లయి చేయడానికి వీలు లేదని చెప్పారట కలెక్టరుగారు. ప్రజల ఆకలిమంటలను చల్లార్చవలసి వచ్చినప్పుడు ఆలోచించవలసింది లాభ నష్టాలు కాదనే సంగతి కలెక్టరుగారు గుర్తించరు కాబోలు!

సుగాలి సంఘము

సుగాలి సంఘంవారు అడవులమీద [illegible] జీవించేవారు. పశువుల పెంపకం, [illegible] కట్టెలు వగైరా అమ్మకం వీరి జీవనా[illegible] అడవులను రిజర్వు చేయుటంవల్ల [illegible] శక్తి ప్రభుత్వం వీరి స్వతంత్ర [illegible] ఇలాంటి [illegible] తొలగించుకొని, తమ [illegible] లను పొందడానికి, విద్యావిహీనం [illegible] అవమానకరమయిన క్రిమినల్ [illegible] విముక్తి పొందడానికి, తగిన మార్గా[illegible] సుగాలీ సంఘ ప్రతినిధులందరు సమావేశం [illegible] యన్. వనే నాయక్‌గారొక సందేశం [illegible]

కిరసనాయిల్ కరువు

●

[illegible] పట్టణం అంతటికీ కలిసి ఒకే ఒక కిరసనాయిలు డిపో ఏర్పాటు చేశారు. చుట్టుపట్ల గ్రామాలకుకూడా ఇదేసిల డిపో. ఈ డిపోదగ్గర వేలకొలది ప్రజలు పోగవడం; తోపుడు, తొక్కిసలాటల వల్లంగా కష్టపడి సంపాదించిన కిరసనాయిలు మట్టిపాలు కావడం; ఇంకా పురిమిమించితే కాళ్ళు, చేతులు విరగడం జరుగుతూంది. దీనంతటికీతోడు షావుకారు, పోలీసు అధికారులు కలిసి ఆడుతూన్న నాటకం.

ఒకనాడు సాయంత్రం ఏడు గంటలకు షావుకారు గారు కిరసనాయిలు డిపోద్వారం తెరిచారు. అదివరకే ఎంతోసేపటినుంచి పడికాపులు కాస్తున్న ప్రజలు, తలుపులు తెరిచేసరికి ముందూ వెనుకా చూచుకోకుండా ముందుకు వురికారు. ఈ తోపులాటలు ఇంకా సర్దుకోలేదు: ఇంతలోకే షావుకారు తలుపులు మూసేశారు. ఏమిటీ అన్యాయం? 7 గంటలకు తెరచి, ఎనిమిదింటికే మూసేశారేమా అని అంతా విభ్రాంతిపోయారు. ఇంతలోకే ఇంటికి వెనకభాగాన పెద్దకిరసనాయిలుడబ్బాలతో పోలీసులు ప్రత్యక్షమయ్యారు. తొంగిచూసేసరికి, లోపల ఇంకా కొందరు పోలీసులు కనుపించారు. కిరసనాయిలుతో డబ్బాలు నింపుకుంటున్నారు. వందలాది ప్రజలు, కలా ఒక సీసా కిరసనాయిలుకై పోచుకొని అల్లల్లాడిపోతున్నారు - ఏ 'సుకృతమో' చేసుకొని పోలీసు అధికారులుగల పుణ్యాత్ములకి డబ్బాలతో కిరసనాయిలు!

ఇదిచూచి ప్రజలంతా ఈవైపుకి పరుగెత్తుకొచ్చారు. మళ్ళీ తోపులాటలు. అక్కడున్న కమ్యూనిస్టు యువకులు, ప్రజలందరిని వరుసగా నిల్చోపెట్టడానికి ఎంతో కృషి చేశారు. అలా అయితే అందరికీ చక్కగా కిరసనాయిలు దొరుకుతుందని నచ్చచెప్పడానికి ప్రయత్నించారు. అలవ్యమయితే కిరోసిన్ దొరకదేమో అన్న అతృతచే వైచేయి అయింది - ఈప్రయత్నాలు ఫలించలేదు. ఇంతలోకి వర్తకుడు తలుపులు మూసేశాడు: ఒక పోలీసాయనను మాత్రం లోపలికి రానిచ్చాడు. ప్రజలంతా ఏమిటయ్యా ఈ అన్యాయం అని అడిగితే, పోలీసుకి డబ్బా నింపుతూ - కిరోసిన్ స్టాకు అయిపోయిందన్నాడు వర్తకుడు. ప్రజలంతా నిరాశతో యింటి ముఖం పట్టారు. "ఇలా ఎంతో దూరంనుంచి రావడం, ఫలితం లేకుండానే కాళ్ళీడ్చుకుంటూ ఇంటికి పోవడం ఏమీ బాగులేదు. మీ మీ ప్రాంతాల్లోనే డిపోలు పెట్టించమని, అందరూ సంతకాలుచేసి మహజర్లు పంపుతే కలక్టరు తప్పక పెట్టి స్తాడ"ని కమ్యూనిస్టు యువకులు వాళ్ళకు బోధించారు; మహజర్లు రాసి ఇచ్చారు. అప్పుడే రెండు మూడు కేంద్రాల్లో అయిదారువందల సంతకాలు పెట్టారు.

కుర్రవాళ్ళమాటలు వినవద్దట!

తాడికొండ ఫిర్కాలో, చాలా గ్రామాలలో ఇంతవరకు కిరసనాయిలు డిపోలేదు. ఫిబ్రవరి రెండో తేదీని పది గ్రామాల కూలీలు, రైతులు, డిప్యూటీ కలక్టరు వద్దకు కిరసనాయిలు కోసం మహజర్లతో వెళ్ళారు. "మీకోసమే వేచికూర్చున్నాము: వెంటనే కిరసనాయిలు వచ్చేటట్లు చేస్తాను: మీరు కుర్రవాళ్ళ మాటలువిని మాటిమాటికి ఆఫీసుకు రావద్దని చెప్పి పంపారట కలక్టరుగారు. కాని ఇంతవరకు ఆ గ్రామాల గతి ఆలోచించిన పాపానపోలేదు. అమ్మ పెట్టా పెట్టదు అడుక్కు తిననివ్వదన్నట్లుంది. ఈ సామ్రాజ్యవాద అధికారుల ధోరణి. వీళ్ళు తమ బాధ్యతను గుర్తించి ప్రజల అవసరాలను తీర్చరు; ప్రజల క్షేమాన్నికోరి ఎవరయినా కృషిచేస్తే, వాళ్ళను కుర్రవాళ్ళని చులకన చేయడం, వాళ్ల మాటలు విన వద్దని ప్రజల్ని హెచ్చరించడం!

ఇక లైసెన్సులిచ్చి డిపోలు ఏర్పాటుచేసిన గ్రామాల సంగతి చూద్దామంటే, అవీ యిలాగేఅఘోరిస్తున్నాయి. వర్తకులు కిరసనాయిలు డబ్బాలు దాచివేసి, దొంగతనంగా అమ్ముతున్నారు; తమగుమ్మంముందు కాచుకొని కూర్చుండే పందలాది ప్రజలకు లేదుపొమ్మంటున్నారు. తుళ్ళూరులో వర్తకుడు ఇలా దొంగవ్యాపారంచేస్తూంటే పట్టుకొని ప్రజలు పోలీసు ఇన్‌స్పెక్టరు దగ్గరకు తీసుకువెళ్ళారు; దొంగతనం రుజువైనా యీ ఉద్యోగి ఏమీచేయలేదు. అప్పైని ప్రజలు సరాసరి డిప్యూటీ కలెక్టరు దగ్గరకు వెళ్ళారు. చూస్తానన్నాడట అతను. ఆచూడ్డం వలితం మాత్రం కనబడలేదు. అధికారులు ఇలా నిర్లక్ష్యంగా వుండడం చూచి, వర్తకులు మరింత చెలరేగుతున్నారు. ప్రజలను ఇంకా ఎక్కువగా వేధించుకు తింటున్నారు. తాడికొండ గ్రామంలో కిరసనాయిలు రావడంలేదని వాలంటీర్లతో చెప్పడం, రాత్రిపూట దొంగతనంగా డబ్బా 12-0-0 చొప్పున అమ్ముకోవటం జరుగుతూంది.

కమ్యూనిస్టుల కృషి

పొన్నెకల్లులో కమ్యూనిస్టు యువకులు, [illegible] యిలు వచ్చిన సంగతి తెలుసుకొని, గ్రామ సం[illegible] బోర్డు అధ్యక్షుని సహాయంతో, అది అందరికి అం[illegible] చేశారు. అందరికీ చిప్పచెప్పి పనిపిల్లలుండ[illegible] చెట్టించు వరకు చేశారు. పుగాకు [illegible] జీవనమునకు కిరసనాయిలు ఎంత అవసరమో [illegible] చెప్పనక్కర్లేదు. అయినా దీనిని సరిగా సప్లయి [illegible] కాని ప్రభుత్వంవారు ఏలాంటి ఏర్పాట్లు [illegible] పోవటం బాధ్యతారహితంగా ప్రవర్తించడమే [illegible] తప్పదు.

చమరు గ్రామంలో 7 గురు కిరోసిన్ లైసెన్సు దారులకు 42 డబ్బాల కిరసనాయిలు సప్లయి చేయబడింది. అక్కడి కమ్యూనిస్టులు, పాసుపుస్తకాల సహాయంతో ఈ చమురును గ్రామంలో వున్న 1500 ఇండ్లకు సక్రమంగా పంచిపెట్టారు. ప్రతి [illegible] చీట్ల విధ్వరంవల్ల ఈ పంపకం అంతా శాంతంగా, సాఫీగా జరిగింది. ఈ కృషిని గ్రామస్థులంతా ఎంతో మెచ్చుకున్నారు. ఈ అనుభవంమీద ఆహార పదార్థాల కమిటీని స్థాపించడానికి ఏర్పాటు జరుగుతూంది.

నాగాయలంక గ్రామానికి 36 డబ్బాల కిరసనాయిలు వస్తూవుంది. షావుకార్ల దురాశమూలంగా ప్రజల అవసరాలు లెక్కలోకి వస్తాయా! ఎక్కువ ధరిచ్చి షావుకార్లు డబ్బాలనే కొనివేసి, ప్రజలకు చమురు అందకుండా చేశారు. ఇలా అయితే లాభంలేదని కమ్యూనిస్టులు కార్యరంగంలోకి వచ్చారు. పంచాయతీబోర్డు [illegible] ప్రతియింటికి సీసడు చొప్పున ఇప్పించారు. అప్పుడు కిరసనాయిలు అందరికీ అందుతూంది. షావుకార్ల తంటాలకు మంత్రం పడింది.

★ ప్రపంచ యుద్ధ సమీక్ష

రెజెవ్ ఆక్రమణతో. రెడ్ఆర్మీ ఈ వారం మరో గొప్ప విజయాన్ని సాధించింది. మార్షల్ టిమోషెంకో ఇల్మెన్ సరస్సుకు ఆగ్నేయంగా దాడి ప్రారంభించాడు. డెమయాన్స్క్ పట్టుబడింది: 302 ప్రదేశాలు వశమయ్యాయి. 900 చదరపు మైళ్ళు సోవియట్లు స్వాధీనమయింది. ఇరట జర్మను 16 వ సైన్యం పెద్ద దెబ్బతింది. స్టారియారష్యా వైపుకు రెడ్ ఆర్మీ సాగుతోంది. మాస్కో-వ్యాజ్మా రైలులోని 'ముఖ్యస్థలం' సోవియట్లు వశమయింది. వ్యాజ్మా పతనం త్వరలో గానవచ్చు. దీనికి 30 మైళ్ళ దూరంలో సోవియట్లు సైన్యాలున్నాయి. స్మోలెన్స్క్ వైపుకు సోవియట్లు విజయయాత్ర సాగుతోంది.

నోవోరోసిస్కు పతనం కాలేదు. దాసెట్టులో శత్రుప్రతిఘటన తీవ్రమౌతోంది. ఖార్కోవ్ పట్నమూన కూడా శత్రుప్రతిఘటనను అతిక్రమించి సోవియట్లు నెమ్మదిగా సాగుతోంది. కుర్స్క్-బ్రియాన్స్క్ మధ్యనున్న (కుర్స్కుకు పడమట) లగోవ్, దిమిత్రీ. సేవ్స్కులను రెడ్ఆర్మీ వశపరచుకొంది.

రెజెవ్ ప్రాముఖ్యత

రెజెవ్. రైళ్ళకూ, రోడ్లకు కూడలి స్థానం. నలు వైపులకూ రైల్వేలకూ, ముఖ్యమైనరోడ్లు ఇక్కడ కలు స్తాయి. అంతేగాక హిట్లరు రక్షణ కేంద్రాలలో ఒకటి.

రెజెవ్‌ను వేదికగా జేసుకొని, కాలినిన్ వశం చేసికొని తద్వారా మాస్కోపై దెబ్బతీసే ప్రయత్నం తప్పదని తెలిసి, రెడ్ఆర్మీ గత సెప్టెంబరులో ఆ ప్రయత్నాన్ని వ్యర్థం చేసింది.

"1941 శీతాకాలంలో హిట్లరు, 'రెజెవ్‌ను పోగొట్టు కొవడం అంటే యుద్ధంలో ఓడిపోవడంతో సమానం' అని అన్నాడు." (యస్కోమ్యాన్) దాని కిప్పుడంత ప్రాముఖ్యత లేకపోయినా, ముఖ్యమైన స్థానమే.

ఒక్క సంవత్సరంలో దాదాపు రెజెవ్ జిల్లా అంతా కోటలతో రక్షణశ్రేణులను జర్మన్లు నిర్మించుకున్నారు. అందుకే 1941 లో వలె "పొజిషనల్ వార్‌ఫేర్" ను గత సెప్టెంబరులో చేయవలసి వచ్చిందని మాస్కో న్యూస్ వ్రాసింది. గత సెప్టెంబరులో, సోవియట్ శతఘ్నిదళాలు తీసిన దెబ్బలు, ఈనాటి రెజెవ్ పతనానికి సహాయపడ్డాయి.

రెజెవ్ పతనంతో, మాస్కో-వెలికిలుకి రైల్వే మార్గం అంతా ఖాళీ అయింది. లాట్వియా సరిహద్దుకు 80 మైళ్ళ దూరం వరకు సోవియట్లు సైన్యాలు నిరాటంకంగా ప్రయాణం చేయవచ్చు.

గెరిల్లాయోధుల సందడి

సోవియట్లు విజయాలకు తోడుగా యుక్రెయిన్ గెరిల్లాల పోరాటం హెచ్చింది. లెనిన్‌గ్రాడ్ రంగంలో 1942 లో, 40 వేల 6 వందలమంది జర్మన్లను గెరిల్లాలు హతమార్చారు. మూడు రోజులలో, జర్మన్ ఆక్రమిత రష్యా అంతటిలోను, 13 వేల 500 మంది జర్మన్లను చంపి, 66 రైళ్ళను పడగొట్టి, 244 బ్రిడ్జిలను ధ్వంసంచేశారు.

ఆక్రమిత ప్రజల ఆహుతి

సోవియట్లు విజయాలు, సత్వరం రెండవ రంగం తెరవాలనే ఆందోళనను హెచ్చుచేస్తున్నాయి. రెండవ రంగం ఆలస్యమైనకొలదీ, వీరి బాధలు హెచ్చు తున్నాయి. ప్రజాసేవలో తమ సర్వస్వమూ అర్పించే మహావ్యక్తుల ప్రాణాలెన్నో ఎగిరి పోతున్నాయి. నార్వేలో 17 గురు కమ్యూనిస్టులు మరణశిక్షకు గురి అయ్యారు. నార్వేజియన్ కమ్యూనిస్టుపార్టీ సెక్రటరీ, ఓట్టార్‌లీ కూడ బలిఅయ్యాడు.

సోవియట్లు విజయాలు, హిట్లరు యంత్రదళానికి వెన్ను విరుగగొట్టి మిత్రరాజ్య ప్రజావిజయానికి పునాది వేశాయి. ఆవిధంగా ఆశాజ్యోతి చూపిం చాయి. కాని సోవియట్లు ఇంకా ఒంటరిగానే పోరాడు తోంది. రెండవరంగం తెరవడంగాని, తెరిచే సూచనలు గాని కన్పించడంలేదు. హిట్లరు తన యావత్ శక్తినీ కేంద్రీకరించి, ఆక్రమిత యూరప్ దళాన్నంతా బలవంతాన సమీకరించి, దెబ్బగొట్టాలని చూస్తున్నాడు అయినా రెండవరంగం లేకపోవడం, మరో మహా ఆపదను సూచిస్తోంది.

రెండవరంగాన్ని రాకుండా చేస్తున్న దెవరు? అభి వృద్ధినిరోధకముఠా అని వేరే చెప్పనక్కరలేదు. భారత స్వాతంత్ర్యంతన పరిష్కరించిన ముఠాయే-తద్వారా వీర చైనాకు సహాయంని రాకరింప నిరాకరించిన ముఠాయే- డార్లన్ కుట్రకు మూలకందమయిన ముఠాయే-జనరల్

ముందు ఈ అభివృద్ధి నిరోధక ముఠా పోవాలి

జిరో చుట్టునున్న విచీ అనుకూలురను సపోర్టుచేసే ముఠాయే-దీనికి కారణం.

ట్యునీషియా

ఆఫ్రికా వ్యవహారాలే ఇందుకు తార్కాణం. ప్రజల దాస్యవిముక్తినే ఆశయంగా పెట్టుకొన్న రెడ్ ఆర్మీకి అమోఘవిజయాలు. ఇక, ట్యునీషియాలోనో, మందగొడి నడకలు - దాగుడుమూత యుద్ధాలు.

మారెత్ శ్రేణివరకు బ్రిటిషుసైన్యం పోయింది. రోమెల్ ఆక్రమించుకొన్న కాసెరెన్ మార్గాన్ని అమె రికన్ సైన్యం తిరిగి వశపరచుకొంది. ఉత్తరాన సాగించిన దాడికి మిత్రరాజ్యాలు తట్టుకోగల్గాయి. కని వారం, రోమెల్ సాగించిన దాడి, (మారెత్‌వద్ద) కూడా భగ్నమయినట్లు తెలుస్తోంది. కాని ఇవన్నీ దాగుడుమూత యుద్ధాలే.

ట్యునీషియా నుండి శత్రువును తరిమేశక్తి మిత్ర రాజ్యాలకు లేకపోలేదు. కాని కావాలనే కాలవిలం బనం చేస్తున్నారు. ట్యునీషియా అయిపోతే, రెండవ రంగం తెరవక తప్పదు. రెండవరంగం తెరిస్తే ప్రజా విప్లవాలలో, సోవియట్లు అనుకూల ప్రజా ప్రభుత్వాలు వస్తాయి. ఆభయంవల్లనే, ఈ అభివృద్ధి నిరోధకముఠా ధోరణి ఇలావుంది.

డిగాలీ కార్యక్రమం

ఫ్రెంచి ప్రజావిప్లవపార్టీలన్నీ సపోర్టు చేస్తున్న సంఘాయే విజయానికి త్రోవ." ఐవర్‌మాంటాగూ, లండన్‌నుండి పంపిన వార్తల ననుసరించి, జనరల్ డిగాలీ ఈ క్రిందికార్యక్రమాన్ని సూచించాడు. దానిని విప్లవపార్టీలన్నీ సపోర్టు చేశాయి.

(1) ఉత్తరాఫ్రికాలో. పత్రికాసభా స్వాతంత్ర్యా లను నెలకొల్పాలి. (2) పూర్వం ఫ్రెంచి రిపబ్లిక్‌లో వున్న లా లన్నిటినీ తిరిగినెలకొల్పాలి. (విచీ ప్రభు త్వం వాటిని రద్దుచేసింది.)

(3) ఆల్జీర్స్‌లో ఒక ప్రాతినిధ్యసంఘం - అసెం బ్లీని-ఎన్నుకోవాలి. ఇదివరకటి ఫ్రెంచి చాంబర్ ప్రతినిధులు, ఉత్తరాఫ్రికా కౌన్సిలు మెంబర్లు, సై న్యాధిపతులు, వాణిజ్యసంఘప్రతినిధులు, ట్రేడ్‌యూని యన్ ప్రతినిధులు, ట్రేడ్‌యూనియన్ ప్రతినిధులు, వ్యవసాయ ప్రతినిధులు అందరూ దీనిలో ఉండాలి.

అలాంటి పక్షంలో, 'తాను ఫైటింగు ఫ్రెంచి నేష నల్ కమిటీని రద్దుచేసి, దాని తరపున ప్రతినిధుల సంపడానికి సిద్ధమని తెలియజేశాడు.

ఫ్రెంచి సెనేట్ సభ్యుడూ, ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ నాయకులలో ఒకడూ అయిన మార్సెల్ కాషిన్ రహస్య రేడియోద్వారా ఇలా తెలియజేశాడు. (ఇతడు ఫ్రాన్సులో రహస్యంగా నున్నాడు.)

"జాతీయ విప్లవ తిరుగుబాటుకూ ఫ్రెంచి దాస్య విముక్తికి అవినాభావ సంబంధ మున్నదని తలిచే డిగాలీవంటి దేశభక్తులందరినీ ఐక్యపరచడానికి పని చేయాలని, హిట్లరుకు ప్రతికూలంగా పోరాటం సాగిం చవలసిందని" తెలియజేశాడు.

పోలిష్ సమస్య

కాని అభివృద్ధి నిరోధక ముఠా ఈ పంథా అవ లంబించుటలేదు. సోవియట్లు విజయాలు వీరికి గుండె దిగులు కల్గించుతున్నాయి. అపుడే సోవియట్లు-వ్యతి రేక ధోరణులనుగూడా ప్రోత్సాహిస్తున్నారు.

లండన్‌లోని 'పోలిష్ ప్రభుత్వం' తరపున ప్రక టించే పత్రిక ఇలా వ్రాసింది. "సోవియట్లు బైలో రష్యాలోను, సోవియట్లు యుక్రెయినులోను చేసిన బైలో రష్యా, యుక్రెయిను భాగాలను పోలిష్ ప్రభుత్వం గుర్తించదు. ఈ భాగాలు తిరిగి పోలండుకివ్వాలి." ఇంకా ముందరికాళ్ళకు బంధాలేద్దామని, ఇలా కూడా వ్రాసింది. "మా తూర్పు సరిహద్దులని పొడిగించాలని ఉద్దేశ్యంగాదు. నీపర్‌నదికిగాని నల్లసముద్రానికిగాని మా సరిహద్దులను పొడిగించవలచలేదు." దీని అర్థం, సోవియట్లు, అలాంటి అందరాని కోర్కెలు పోలండులో కోరుతున్నదనే. దీనికి జవాబు ఎన్నడో, సోవియట్లు ప్రచురణాధికారి కామ్రేడ్. జాస్లావ్‌స్కీ చెప్పారు. అతడు స్టాలిన్ ఇదివరకు చెప్పిన మాటలను తిరిగి ఇలా చెప్పారు. "మా సహాయం లభించుతుందని ఆశించే, ఆక్రమిత యూరోపియన్ ప్రజలమీదగాని, స్లావ్ ప్రజలమీదగాని, మా కోర్కెలను రుద్దము. మా ప్రభుత్వాన్ని బలవంతాన అంటగట్టం. అలాంటి యుద్ధ ఆశయాలు మాకు లేవు, ఉండబోవు." అయితే "బాల్టిక్ రాష్ట్రాలుగాని, బైలో రష్యానుగాని రష్యా ఎవరికీ బహూమతి ఈయజాలదు. ఇవి సోవియట్లు దేశంలో అంతర్భాగాలే. వీటికి విముక్తి కల్గించడానికి రెడ్‌ఆర్మీ ఈనాడు పోరాడుతుంది."

ఫిబ్రవరి 25 వ తేదీన పోలిష్ ప్రభుత్వపు ప్రకట నకు జవాబుగా, సోవియట్లు అధికార ప్రచురణ గావిం చింది. "యుక్రేనియను ప్రజలను, బైలో - రష్యను ప్రజలను తిరిగి తమ సోదరులతో కలిసే హక్కును నిరాకరించడం, పోలిషు ప్రభుత్వ సామ్రాజ్యవాద ధోర ణిని తెలియజేస్తోంది. అట్లాంటిక్ చార్టరు యుక్రెయిను బైలో-రష్యన్ ప్రజల జాతీయహక్కులను నిరాకరించాల మని చెప్పడంలేదు. ఆ చార్టరులో ప్రజల జాతీయ హక్కులను గుర్తించే సూత్రం ఇమిడియుంది."

"ఈనాటి పోలిషు ప్రభుత్వవర్గం పోలిషు ప్రజల నిజాభిప్రాయాన్ని ప్రతిబింబించుటలేదు." అని కూడా ఈ ప్రకటనలో వుంది. ఇంకా, "యుక్రెయిన్, బైలో- రష్యా ప్రజలతోను, ఇతర సోవియట్లు ప్రజలతోను, పరస్పర విశ్వాస స్నేహాలను సంపాదించినప్పుడే. పోలండు, బలీయమైన ఐక్యమైన పోలండును తిరిగి నెలకొల్పుకోగలదు" అని ఈప్రకటన తెలియజేసింది. ఈ జవాబు సామ్రాజ్యవాదుల అభివృద్ధి నిరోధక ధోరణిని బట్టబయలు చేసింది.

సోవియట్లుతో ఒడంబడిక గావించుకొన్న అనంతరం నికోర్స్కీని తీసివేసి, సోవియట్లు ప్రతికూల ముఠాను పైకెక్కించాలని గూడా, ఈఅభివృద్ధి నిరోధక ముఠా చూస్తోంది. ఈధోరణి అనేక విషయాలలో వ్యక్తమౌ తోంది. ఫిన్లండు విషయమై, కాలిఫాక్సు, వమ్మర్ వెల్సుల సమావేశం. ఫిన్లండు శాంతిని కోరుతున్నా మాస్కో మాట్లాడదలచలేదని దుష్ప్రచారమూ, ఇదే తెలియజేస్తుంది. ఆఫ్రికాలో, సోవియట్లుతో సంబంధ బాంధవ్యాలు త్రెంచివేయుండని తెచ్చిన తీర్మానంకూడ అచటిఫాసిస్టులు అనుకూలుర ధోరణి తెలియజేస్తుంది.

వలస రాజ్య కార్యదర్శి ఆలివర్‌స్టాన్లీ "బ్రిటిషు వలసదేశాల బాధ్యత ఒక్క బ్రిటన్" కే వుందంటూ, వాటి స్వాతంత్ర్యాన్ని నిరాకరించాడు. అతన్ని విమర్శిం చిన వారందరూ, ఏ అమెరికాకో భాగం వుంటకపోతే తగాదాలు వస్తాయనే ధోరణితప్ప, వలసదేశ స్వాతం త్ర్యం సంగతి ఎత్తలేదు.

బ్రిటిషు అమెరికను ప్రజలు, ఇండియాచైనా ప్రజ లతో కలిసి, బ్రిటిషు అమెరికను పరిపాలనా వర్గంలోని అభివృద్ధి నిరోధక ముఠాను తొలగించకపోతే, ప్రమా దం తప్పదు. త్వరితవిజయం కంటె, హిట్లరుకు లొంగ డమే మంచిదని ఈ ముఠా భావించుతోంది. యుగో స్లావియాలో గెరిల్లా నాయకుడు, మిహాయిలోవిచ్ ద్రోహంచేయడానికి కారణమేమిటి? సోవియట్లు విజ యాలను చూచి భయపడి, ఇంతకంటె అక్షరాజ్యాలకే లొంగడంమంచిదని ఈబూర్జువానాయకుడు భావించాడు.

చైనా - జపాను

యూరప్‌లో అవలంబించిన ధోరణే ప్రాచ్యదేశా లలో గూడ అవలంబించుతున్నారు. జపాను నౌకా దళాన్ని నాశనం చేయడం (22 నౌకలను 15 వేల సైనికులను.) సంతసించదగిన విషయమే. ఈ అప జయంతో, ఆస్ట్రేలియాకు తక్షణ ప్రమాదం తప్పినా, జపాను బలహీనపడిందని భావించరాదు. జనరల్ హూయింగ్-షి-హూయీ, అమెరికాలో పున్న మేడాం ఛాంగ్-కై-షేక్, ఈవిషయాన్నే తెలియజేస్తున్నారు. టైమ్సుపత్రిక సైతం జపానుకు అనేక రిజర్వు రక్షణశ్రేణులున్నాయని, జపానును వెనక్కి తరిమే యాలని, శత్రుదళాన్ని తక్కువ అంచనా వేయవద్దని అంటున్నది. లార్డుక్రాన్‌బారన్ "బర్మాను జరిగి జయించి, బర్మారోడ్డును తిరిగి చైనాకు అనుకూలంగా ఉంచేంతవరకు ఏమంత ఎక్కువసహాయం చేయలేం" అని అన్నాడు. కాని బర్మారోడ్డును, ఇపుడు తిరిగి వశపరచుకొనే యత్నం లేదని, ఈ సంవత్సరాంతం వరకు బర్మాపై దాడి జరగదని అసోసియేటెడ్ ప్రెస్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నారు.

అన్నిచోట్లా ఈనాడు అక్షరాజ్యాలు తిరోగమ నంలో వున్నాయి. మిత్రరాజ్య బలంలో పోల్చిచూస్తే జపానుకూడా బలంగాలేదు. అయినా, జపాను ప్రమా దం తొలగకపోవడానికి కారణం ఏమిటి? సామ్రాజ్య వాద ధోరణియే. ఇండియాను దాసినత్వంలో వుంచి బలహీనప్రదేశంగా వుంచారు. ఆవిధంగా చైనా సేను భాగాన్ని బలహీనపరచారు. ఇండియా, బర్మా ఇండో నేషియా, ఫిలిప్పైన్‌లకు స్వాతంత్ర్య మొసగుటయే, ప్రాచ్యదేశంలోని ఫాసిస్టు మూకలను పరిమార్చ గలదు. 9—1—43

— కామ్రేడ్ తుమ్మల వెంకటరామయ్య



Published by Katragadda Rajagopala Rao, and Printed by The Popular Printers, Governorpet - Bezwada.

END OF ISSUE